# రోజురోజుకు దిగజారుతున్న మిర్చి ధర

- 32వేల నుంచి 36వేలకు పెరిగిన దేశీరకం మిర్చి
- 20,200 నుంచి 18,500లకు పడిపోయిన తేజ మిర్చి ధర





9లో...




వరంగల్ వార్త


వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 13, మార్చి 2024 16 పేజీలు


# కులవృత్తులకు సీఎం రేవంత్ క్యాబినేట్... వరాలు

వివరాలు 2లో..






- -16 బీసీ కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు
- -త్వరలోనే తెల్లరేషన్ కార్డులు, రైతు బంధు, రైతు రుణమాఫీ
- -4.5లక్షల ఇందిరమ్మ ఇండ్ల కోసం 22,500కోట్లు కేటాయింపు
- -నియోజకవర్గానికి 3,500 ఇండ్లు

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

పార్లమెంట్ ఎన్నికల వేళా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి క్యాబినేట్ తెలంగాణ ప్రజలకు వరాల జల్లు కురిపించింది. మంగళవారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకొని వాటికి ఆమోదం తెలిపింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కులాలతో పాటు అగ్రవర్ణంలోని పేదలకు ఎస్సీ, ఎస్టీ, ఉప కులాలకు సైతం ప్రత్యేక కార్పోరేషన్ల ఏర్పాటు చేయాలని క్యాబినేట్ ఆమోదం తెలిపింది. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పోరేషన్ల పేరా కలాయాపన చేయడమే తప్ప నిధులుకేటాయించలేదనే విమర్శలు గత కేసీఆర్ ప్రభుత్వం ఎదుర్కోన్న విషయం తెలిసిందే. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వారి మంత్రివర్గం తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజాపరిపాలన అందిస్తూ వంద రోజులలోపే 6 గ్యారంటీలను అమలు పరుస్తూ పలు కీలక నిర్ణయాలు తీసు కుంటూ ప్రజా



2లో..



2లో..

## 16న పెళ్లి అంతలోనే అదృశ్యం

- ఎస్సారెస్పీ కాల్వలలో మృతదేహం లభ్యం
- వరుడి మిస్సింగ్ మిస్టరీ విషాదాంతం
- కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు

*వరంగల్, ప్రభాతవార్త :*

మరో ఐదు రోజుల్లో పెళ్లి.. అంతలోనే వరుడు అదృశ్యమయ్యాడు.. పెళ్లి కార్డులు పంచడానికి వెళ్లిన అతడి బైక్ హసన్‌పర్తి మండలం పలివేల్పుల ఎస్సారెస్పీ కాల్వ వద్ద లభ్యం కాగా, వర్ధన్నపేట మండలం కుమ్మరిగూడెం శివారు ఎస్సారెస్పీ కెనాల్‌లో అతడి మృతదేహం లభ్యమైంది. వివరాలు.. బాధితుడి తల్లి శకుంతల సోమవారం కాకతీయ యూనిర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హనుమకొండ పట్టణంలోని గోకుల్‌నగర్‌కు చెందిన భూక్యా కృష్ణ తేజ వివాహం ఈ నెల



## బీజేపిలోకి.... ఆరూరి

### కేంద్రమంత్రి అమిత్‌షాతో భేటి

- వరంగల్ ఎంపీ బరిలో నిలిచేందుకు కసరత్తు
- ఇప్పటికే మాజీ ఎంపీ సీతారాం నాయక్ చేరిక
- బీఆర్ఎస్‌కు వరుస షాకులు

*వరంగల్, ప్రభాతవార్త :*

టీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కమలం గూటికి చేరుతున్నారని విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఆయన కలిశారని ప్రచారం జరగడం చర్చనీయాంశంగా మారింది. కొంతకాలంగా ఆయన గులాబీ పార్టీని వీడి బీజేపీలో చేరుతారనే పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో అప్రమత్తమైన బీఆర్ఎస్ అధిష్టానం అరూరితో మాట్లాడి బుజ్జగించినట్లు తెలిసింది. అయితే కొద్ది రోజులుగా సైలెంట్‌గా ఉన్న ఆయన మంగళవారం అమిత్‌షాను కలవడంతో కమళ దళంలో చేరి వరంగల్ లోక్‌సభ నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది.

**ఆర్థిక..అంగ బలం..**

వరంగల్ పార్లమెంట్ పరిధిలో మాదిగ సామాజిక

## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఏజెన్సీలు

2లో..

- గడువు ముగిసిన కూల్‌డ్రింక్స్ విక్రయిస్తున్న ఏజెన్సీలు
- ఎం.ఆర్.పి ధర కంటే అధనంగా వసూలు చేస్తున్న ఏజెన్సీలు
- పట్టించుకోని సంబందిత జిల్లా అధికారులు

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాలో కూల్‌డ్రింక్స్ విక్రయిస్తున్న పలు ఏజెన్సీలు గడువు తేదీ ముగిసిన వాటిని విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెల గాటాలు ఆడుతున్నారు. ఇది ఇలా ఉంటే ఎం.ఆర్.పి కంటే అధిక ధరలకు విక్రయి స్తున్నారు. అయినా పట్టించుకొని సంబందిత అధికారులు ఏ ఒక్కరోజైనా ఎక్స్‌పెరి తేదీ సంబందించి తనిఖీలు చేసిన దాఖలాలు లేవని ప్రజలు అంటున్నారు. జిల్లాలో ఇంతా జరుగు తుంటే సంబందిత అధికారులు చూసిచూడనట్లు వ్యవహరి స్తున్నారని ప్రజలు చర్చించు కుంటున్నారు.





## జోరుగా బెల్టు దందా

వివరాలు 2లో..

- -గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం
- -వైన్స్ బందున్న సమయాల్లో పెద్ద ఎత్తున విక్రయాలు
- -పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

*ప్రభాతవార్త-పరకాల:*

గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది. వైన్స్ సమయం ముగిసిన బెల్టుషాపుల్లో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. ఇంత జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. గొడవలు జరుగుతున్నా పట్టించుకునే వారే లేరు. మండల

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఏజెన్సీలు

మొదటి పేజీ తరువాయి :

ఏజెన్సీలు టాటా ట్రాలిలో కూల్‌డ్రింక్స్ తీసుకొని ఊరూరా తిరిగి దుకాణాల్లో ఎం.ఆర్.పి ధర కంటే అధనంగా వసూలు చేస్తున్నారని దుకాణా యజమానులు ఆరోపిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే మీరు ఇంకో ఐదు రూపాయలు ఎక్కువ తీసుకొని విక్రయించుకోమని ఉచిత సలహాలు ఇస్తున్నారన్నారు. ఏ ఎజెన్సిలు అయినా ఎం.ఆర్.పి కంటే తక్కువ ధరకు రైటల్ షాపులకు విక్రయించాల్సింది పోయి అధిక ధరలు వసూలు చేస్తున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లో దుకాణా దారులు చదువుకొని ఉండరు కాబట్టి వారికి ఏది ఇస్తే అదే తీసుకోవడం తెలుసని వారికి గడువుతేదీ ముగిసిన కూల్‌డ్రింక్ విక్రయి స్తున్నారు. వాటికి సంబందించిన బిల్లులు అడుగగా వాటితో మీరు ఏం చేసుకుంటారు ఇన్‌కం టాక్స్ పే చేస్తారా ఎంటి అని విడ్డూరంగా మాట్లాడు తున్నారని దుకాణా దారులు చెబుతున్నారు. అంతే గాకుండా ఇతర సరకుల్లో కూడా గడువు ముగిసిన వస్తువులను విక్రయి స్తున్నారని పలు ఆరోపణలు వినిపి స్తున్నాయి. సంబంధిత జిల్లాశాఖ అధికారులు సక్రమంగా తనిఖీలు నిర్వ హించి ఉంటే ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవని పలువురు వాపో తున్నారు. వేసవి సీజన్ వచ్చినందున ఎలాంటి డ్రింక్‌లు ఇచ్చినా తీసు కుంటారనే అభిప్రాయంలో ఏజెన్సీ లు ఉన్నాయని ప్రజలు అంటు న్నారు. సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి గడువు ముగిసిన కూల్‌డ్రింక్స్, ఇతర సరుకులు విక్రయిస్తున్న ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# 16న పెళ్లి.. అంతలోనే అదృశ్యం

మొదటి పేజీ తరువాయి :

16న నర్సంపేటకు చెందిన యువతితో పెళ్లి నిశ్చయమైంది. ఈ క్రమంలో పెళ్లి పత్రికలు పంచడానికి ఈనెల 10వ తేదీన వెళ్లిన కృష్ణతేజ తిరిగిరాలేదు. దీంతో కుంటుబసభ్యులు ఆందోళనకు గురై బంధువులు, మిత్రుల ఇళ్లలో గాలించారు. ఎక్కడా ఆచూకీ లభ్యం కాలేదు. కాగా,పలివేల్పల ఎస్సారెస్పీ కాల్వ కట్ట వద్ద రెండు రోజుల నుంచి ఓ బైక్ పార్క్ చేసి ఉందనే సమాచారం మేరకు స్థానికి ఎస్సై రాజ్‌కుమార్ ఘటనా స్థలికి వెళ్లారు. బైకు పరిశీలించగా అందులో పెళ్లి పత్రికలు లభ్యమయ్యాయి. వెంటనే బాధితుడి కుటంబ సభ్యులకు సమాచారం అందించారు. కాగా, వర్ధన్నపేట మండలం కమ్మరిగూడెం శివారు ఎస్సారెస్పీ కెనాల్‌లో కృష్ణ తేజ మృతదేహం లభ్యమైంది. మృతుడి కుటుంబు సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కృష్ణ తేజ.. బైక్ పార్క్‌చేసి ఎస్సారెస్పీ కాల్వలో కొట్టుకుపోయాడా ? లేక పెళ్లి ఇష్టం లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.









# కులవృత్తులకు సీఎం రేవంత్ క్యాబినెట్ వరాలు

మొదటి పేజీ తరువాయి :

ప్రజా సంక్షేమంపై దృష్టి సారించి పలు పథకాలకు శ్రీకారంచుడుతూ శరవేగంగా ముందుకు సాగుతుండడంతో తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణలో నివసిస్తున్న చేతివృత్తి కులాలైన ముదిరాజ్, యాదవ కురుమ, మున్నూరు కాపు, పద్మశాలి, పెరిక,లింగాయ, మేర, గంగపుత్ర కులాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన తరగతులు ఈబీసీల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు ఆర్యవైశ్య కార్పొరేషన్, రెడ్డి కార్పొరేషన్, మాదిగ ఉపకులాల కార్పోరేషన్, మాల ఉప కులాల కార్పొరేషన్‌తో పాటు కొమురంభీం, ఆదివాసీ కార్పొరేషన్, సంతుసేవాలాల్ లంబాడీ కార్పొరేషన్, ఏకలవ్య కార్పోరేషన్ ఇలా మొత్తం 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చేతివృత్తులను ప్రోత్సహించి ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించింది.అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డుల జారీ, 92 శాతం రైతులకు మూడు రోజులలోపే రైతు బంధు అందించే విధంగా నిర్ణయం తీసుకున్నారు.రైతు రుణమాఫీ, 4.5లక్షల ఇందిరమ్మ ఇండ్ల కోసం 22వేల 500కోట్ల రూపాయలు విడుదలకు క్యాబినేట్ ఆమోదం తెలిపింది.ప్రతి నియోకవర్గానికి 3500 ఇండ్ల మంజూరుతో పాటు గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు,మహిళలకు స్వయం సహాయక సఘుల ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఔట్ రింగ్ రోడ్ పరిధిలోని 25 ఎకరాల స్థలంలో వసతి ఏర్పాటు,వచ్చే 5ఏండ్లలో మహిళలను కోటీశ్వర్లుగా చేసేందుకు 15 అంశాలతోకూడిన మహిళ శక్తి ప్రత్యేక పథకం ఏర్పాటు, 82008 డిఎస్సీ అభ్యర్థులకు పేస్కేల్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయం.వేసవిలో సాగునీటి కోసం ప్రత్యేక కార్యాచరణతో పాటు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఇరిగేషన్ అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పినకిన చంద్రఘోష్‌తో కమిటీ ఏర్పాటుతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పైన తెలిపిన 16 బీసీ కులాలతో పాటు మహిళలు, రైతులు, నిరుద్యోగులు, డీఎస్సీ అభ్యర్థులు, గూడులేని నిరుపేదలు, రేషన్ కార్డులులేని లబ్ధిదారులు,సీఎం రేవంత్ రెడ్డి క్యాబినేట్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బీజేపీలోకి అరూరి..!

మొదటి పేజీ తరువాయి :

వర్గానికి చెందిన అరూరికి ఆర్థిక, అంగ బలం ఉంది. వరంగల్ ఎస్సీ రిజర్వుడు లోక్‌సభ స్థానం నుంచి బలమైన అభ్యర్థిని తమ పార్టీ బరిలో దింపాలనే బీజేపీ నాయకత్వం భావిస్తున్న క్రమంలో అరూరి వైపు అధిష్ఠానం మొగ్గు చూపిస్తోంది. దీనికితోడు వరంగల్ లోక్‌సభ పరిధిలో మాదిగ ఉపకులాల్లో ఈ సామాజిక వర్గానికి చెందిన జనాభా అధికంగా ఉండడంతో అయనకు కలిసి వస్తుందని బీజేపీ నాయకుల నమ్మకం. ఈ క్రమంలో ఆయనను వరంగల్ ఎంపీ బరిలో నిలిపి సీటు కైవసం చేసుకోవాలని బీజేపీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతుంది.

**బీఆర్ఎస్‌కు బీటలు..**

అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ పార్టీ నుంచి ఒక్కొక్కరు కారు దిగి ఇతర పార్టీలో చేరుతున్నారు. బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న వరంగల్ నుంచి వరుస షాకులు తాకుతున్నాయి. స్టేషన్‌ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య పార్టీ వీడారు. మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ బీజేపీలో చేరారు. దీంతో పాటు కాంగ్రెస్‌లోకి పరకాల, తొర్రూరు, వర్ధన్నపేట మునిసిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు చేరారు. అదేబాటలో దాదాపు 30 మంది వరంగల్ గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్లు కాంగ్రెస్ చేరడంతో పాటు మేయర్ గుండు సుధారాణి కూడా చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. మొత్తంగా బీఆర్ఎస్ క్యాడర్ అంతా కాంగ్రెస్, బీజేపీ బాటపడుతున్నారు. పదేళ్ల అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ నేతలు.. అధికారం కోల్పోయిన రెండు నెలల్లోనే ఇతర పార్టీల కండువకప్పుకుంటున్నారు. తాజాగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సైతం బీఆర్ఎస్ వీడబోతున్నట్లు తెలుస్తోంది. బీజేపీలోకి వెళ్తే గెలుపు సునాయాసం అవుతుందని ఆయన ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో ఆయన త్వరలో ఢిల్లీలో బీజేపీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే వరంగల్ ఎంపీ సీటు కోసం రిటైర్డ్ డీజీపీ కృష్ణప్రసాద్ తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. దీంతో టికెట్ ఎవరికి దక్కుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

# జోరుగా బెల్టు దందా

మొదటి పేజీ తరువాయి :

పరిధిలోని గ్రామాల్లో వెలిసిన బెల్టు షాపుల్లో మద్యం ఏరులై పారుతోంది.వైన్స్ బంద్ ఉన్న సమయల్లో పెద్ద ఎత్తున విక్రయాలు జరుగుతున్నాయి.ప్రతి గ్రామంలో గల్లీకి ఒక బెల్టు షాప్ వెలిసింది.దీంతో యువత,కూలీలు,రైతులు మద్యానికి బానిసలవుతున్నారు.మండల పరిధిలోని 11 గ్రామ పంచాయతీలు,అనుబంధ గ్రామాల్లో,మున్సిపాలిటీ పరిధిలోని పలు షాపుల్లో,హోటల్స్‌లో మద్యం నిలువ చేసుకొని మద్యం అక్రమ ధరలకు విక్రయిస్తున్నారు.ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ముడుపులు తీసుకుని మిన్న కుంటు న్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**పేరుకే బంద్...**

మున్సిపల్ పరిధిలోని బస్టాండ్ వెనుక,సీతారంపురం, రాజీపేట, దళితవాడ, వెల్లంపల్లి రోడ్డు తదితర ప్రాంతాలల్లో వైన్స్ షాపులు బంద్ ఉండే సమయాలల్లో పెద్ద ఎత్తున మద్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని పలువురు చర్చించు కుంటున్నారు. బెల్టు షాపుల కారణంగా గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా లభ్యమ వుతుందని ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు.బెల్టు షాపుల కారణంగా గ్రామాల్లో తరచూ గొడవలు చోటు చేసుకుంటున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులు కోరుతున్నారు.

## మరమ్మతుకు నోచుకోని

# మారేడుగొండ చెరువు

**ఖరీఫ్ లోపు మరమ్మతులు జరిగేనా ?**

**ఇప్పటికే రెండు పంటలు నష్టపోయిన రైతులు**

**ఆయకట్టులో అంతా నిరుపేద సన్నకారు రైతులే**

*వెంకటాపూర్, మార్చి 12, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట శివారులో ఉన్న మారేడు గొండ (బుర్గపేట) చెరువు మరమ్మతుకు నోచుకోవడం లేదు. జూలై 2023 వ సంవత్సరంలో కురిసిన అతిభారీ వర్షాలకు చెరువు కట్టకు పలుచోట్ల గండ్లు పడి చెరువులోని నీరంతా బయటకి వెళ్లిపోయింది. కొంత మంది ఆయకట్టు రైతులు ఖరీఫ్ సీజన్‌కు దుక్కులు సిద్ధం చేసుకోగా మరికొంత వరినాట్లు సైతం వేశారు. చెరువు తెగిపోవడంతో దుక్కికి సిద్ధమైన పంట భూములు కొట్టుకుపోయి నిస్సారమయ్యాయి. కొంత మంది రైతుల వేసుకున్న వరినాట్లు కొట్టుకుపోయి తీవ్రస్థాయిలో ఆయకట్టు రైతులు నష్టాలపాలయ్యారు. చెరువు తెగిపోగా అప్పటి ప్రభుత్వం పాలకులు, అధికారులు వచ్చి అక్కడి పరిస్థితులను చూసి, రైతులను బాధితులను పరామర్శించారు. వీలైనంత త్వరలో కట్టకు మరమ్మతులు చేపడతామని హామీలు ఇచ్చారు. నీటిపారుదల అధికారులు రూ. 3 కోట్ల 50 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పెండింగ్‌లో పడిపోయింది. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం, ఖజానాలో డబ్బులు లేకపోవడంతో ఇంతవరకు నిధులు మంజూరు కానట్లు తెలిసింది. అయితే అప్పటి నుండి ఇప్పటి వరకు రైతులు రెండు పంటలు (ఖరీఫ్, రబీ) నష్టపోయారు. ఇప్పటి వరకు మారేడు గొండ చెరువు మరమ్మతుకు నిధులు మంజూరు కాకపోవడం, వర్షాకాలానికి ఇంకా మూడు నెలల సమయం మాత్రమే ఉండడంతో ఈ సీజన్‌కు చెరువు మరమ్మతు జరిగి రైతులకు ఖరీఫ్ పంటకు సాగునీరందుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి కట్టకు మరమ్మతులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతు వ్యక్తి మృతి

గార్ల, మార్చి12 ప్రభాతవార్త:

పడుకున్న వ్యక్తి నుండి నురుగులు రాగా చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు వ్యక్తి మృతి చెందిన విషాదసంఘటన మండలంలో జరిగింది. ఎస్సై ఎన్.జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి శేరిపురం గ్రామానికి చెందిన మూతి రాజు(55) గత కొన్నాళ్ళ నుండి మద్యానికి బానిసై ఏపని చేయకుండా ఉంటు తరుచు భార్యతో గొడవపడుతు ఉండేవాడు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు సంతానం, ఈక్రమంలో 11వతేది సోమవారం ఉదయం తాగివచ్చి భార్యతో గొడవపడినాడని, భార్య కూలీపనులకు వెళ్ళి సాయంత్రం రాగా తదుపరి డబాపైన పడుకుంటానని చెప్పి వెళ్ళాడని 7గం.ల సమయంలో కూతురు రేణుక డాబాపైకి వెళ్ళి లేపగా ఉలుకుపలుకు లేక నోటినుండి నురుగు రావడంతో వెంటనే కుటుంబ సభ్యులు గార్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా చికిత్స పొందుతు సోమవారం రాత్రి మృతి చెందాడని మృతుడి కూతురు రేణుక పిర్యాదులో పెర్కోంటు అందించగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెర్కోన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## కొబ్బరికాయ కొట్టిన వర్కింగ్ ప్రెసిడెంట్

మంగపేట మార్చి12, ప్రభాతవార్త

మారు మూల గ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించడమే కాంగ్రేస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. మంగపేట కాంగ్రేస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామంలో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో మంజూరైన 5లక్షలు సీసీ రోడ్డు పనులను మంగపేట కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. మండల కార్యదర్శి ఎంపెళ్ళి సమ మ్రయ్య, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షులు కటుకూరి నాగయయ , జగం బానుచందర్, మండల



యూత్ గౌరవ అధ్యక్షులు రాజకొండ సోమయ్య, మండల సీనియర్ నాయకులు గద్దం శ్రీహరి, దార ధర్మయ్య, సామ వెంకటయ్య, అకినేపల్లి మధు, ముత్యం నారాయణ, కొంపెల్లి కొమురయ్య, పీటల సత్యం, బంటు రాములు, కొత్తపెల్లి సారయ్య, సోమ సమ్మిరెడ్డి, మండల యాకయ్య, తదితరులు పాల్గోన్నారు.

## త్రాగునీరు పైపు పనులు ప్రారంభం

## ప్రారంభించిన మండల అధ్యక్షులు

మంగపేట మార్చి12, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని భోరునర్సాపురం గ్రామంలో మంచి నీటి కోసం గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నీటి ఎద్దడి సమస్య పరిష్కారం అయ్యోందుకు మంత్రి సీతక్క చొరవతో నిధులు మంజూరు చేసిన ఎంపీడిఓ నిధుల నుండి రూపాయలు 2.50లక్షల తో పైపు లైను పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి మాట్లాడుతూ భోరునర్సాపురం గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని మంత్రి సీతక్కకు తెలియజేయడంతో ఆమె వెంటనే స్పందించి స్థానిక అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ఎంపీడిఓ నిధుల నుండి మంజూరు



చేశారని ఆయన అన్నారు. మంగపేట మండలంలో ఎక్కడ త్రాగునీటి సమస్య ఉన్నా మంత్రి సీతక్క దృష్టికి తీసుకు వెళ్ళాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# మంగపేట మండలంలోని ఆశ్రమ పాఠశాలల తనిఖీలు

### వసతులు, పరిసరాల పరిశుభ్రతపై ఆరా

### నూతన ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా

### బ్రాహ్మణపల్లి, చుంచుపల్లిలో పీఓ, అధికారులు

మంగపేట మార్చి12, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి బాలురు, చుంచుపల్లి బాలికల గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలను మంగళవారం ఐటీడిఏ పీఓ చిత్ర మిశ్రా ఏటూర్‌నాగారం, డీడీటిడబ్ల్యూ అధికారులు సంయుక్తంగా సందర్శించారు. ఆశ్రమ పాఠశాలల్లో మరుగుదొడ్లలో నీటి కుళాయిలు సరిపోయేలా చూసుకోవాలని, బాలికల హాస్టల్‌కు టాయిలెట్‌లు ఉన్న ప్రాంతాల్లో డస్ట్ బిన్‌లు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని వారు ఆదేశించారు.పాఠశాలల్లో ఏదైనా క్లిష్టమైన మరమ్మత్తు పనులు సంబందిత గిరిజన సంక్షేమ శాఖతో సమన్వయంతో సమానుకూలంగా నిర్ధారిస్తారని అన్ని గిరిజన విద్యా సంస్థల్లో శిధిలావస్థలో ఉన్న పాత భవనాలు, పాత ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల గురించి సంబందిత ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని, వెంటనే మీ నివేదికను సంబందిత డీడీలు, డిటీడిఓలకు సమర్పించాలని భద్రత సమస్యల కోసం నిర్మాణ స్థిరతన నివేదికను అంచనా వేయడానికి వారు ఎగ్జిక్యూటీవ్ ట్రైబల్ వెల్‌ఫేర్‌తో సమన్వయం చేసుకోవాలి. వంటగది, మరుగుదొడ్లు, డార్మెంటరీ తరగతి గదుల పరిశుభ్రతను



హెడ్‌మాస్టర్ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆర్ఓ ప్లాంట్ మొక్క లభ్యత దాని పరిస్థితి, ఏదైనా మరమ్మత్తులు మరియు ఆవశ్యకత మొదలగు వాటిపై సంస్థల వారిగా ఆర్ఓ వాటర్ స్థితిని పొందాలని డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమాన్ని అభ్యర్థించాలని. వేసవి కాలంలో నిర్ధారించు కోవడం కూడా చాలా ముఖ్య మన్నారు. డార్మెంటరీలలో ఫ్యాన్‌లు క్రియాత్మకంగా ఉండాలని సంబందిత హెడ్ మాస్టర్ ఏదైనా అవసరాల కోసం సంబందిత ఎఇతో సమన్వయం చేసుకోవాలని సమ్మతిని నివేదించాలని కోరారు. అదే విదంగా ఐటిడిఓ పరిధిలోని అన్ని ఏఎహెచ్‌ఎస్‌లు తప్పని సరిగా పైన పేర్కొన్న అంశాలను జాగ్రత్తగా చూసుకోవాలని రాబోయో కొన్ని రోజుల్లోల్లో ఐటిడిఏ అధికారుల తనిఖీలు ఉంటాయని వారు హెచ్చరించారు.

## జీరో కరెంట్ బిల్లులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### - ప్రజాపాలనలో అధికసంఖ్యలో దరఖాస్తులు

వరంగల్ కార్పోరేషన్, మార్చి 12 ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరుగ్యారంటీ పథకాలను అమలు చేసింది. అందులో భాగంగా 200యూనిట్ల వరకు ఉచితకరెంటు అమలు చేయగా ప్రజాపాలనల్లో ఇచ్చిన దరఖాస్తులలో ఉచిత విద్యుత్‌కోసం కరెంటు మీటరు బిల్లులు జిరాక్స్‌తో సహా సమర్పించగా అందులో అప్‌డేట్ కాకపోవడంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనల పథకాల దరఖాస్తులకోసం నిరంతర ప్రక్రియ అని చెప్పడంతో వారి సమస్యలపై ఉచిత పథకాలకోసం మున్సిపల్ కార్పోరేషన్‌లో ఏర్పడిన కౌంటర్ల వద్ద భారీ సంఖ్యలో ప్రజలు బారులు తీరి వారి సమస్యల వినతులను అందిస్తున్నారు.




## ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత..

## -9మందిపై కేసు నమోదు

చిట్యాల, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని చైన్‌పాక గ్రామశివారు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్‌లను మంగళవారం పట్టుకున్నట్లు సిఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్‌లు తెలిపారు. మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన అజ్మీర నందు నాయక్, నేరేడుపల్లి, వజినేపల్లి గ్రామాలకు చెందిన డ్రైవర్లు, ఓనర్లు వరుసగా ముకల స్టాలిన్, తాళ్లపల్లి స్వామి, భీముని మహేందర్, బండి కిరణ్, గట్టు శ్రావణ్, జంగిటి కార్తీక్, బండి విష్ణులు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా నలుగురు డ్రైవర్లు, నలుగురు ఓనర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. దాడుల్లో ఏఎస్ఐ ఈశ్వరయ్య, హెడ్ కానిస్టేబుళ్ల యాకయ్య, రవి, కానిస్టేబుళ్ల జే. శ్రీధర్, ఎస్ సిద్ధార్థ, ఏ.నవీన్, ఎండి అస్లాం జానీ, జి.లింగన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక,మట్టి ట్రాక్టర్ల పట్టివేత

ఐనవోలు,మార్చి12,ప్రభాతవార్త



మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక,మట్టి తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లు,జెసిపిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గైకడి అనిల్‌కుమార్ తెలిపారు.మంగళవారం వనమాలకనపర్తి గ్రామ శివారులో అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లతో పాటు తవ్వకాలు జరుపుతున్న జెసిపిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అలాగే ఆకేరు వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పంతిని గ్రామంలో పట్టుకుని డ్రైవర్లు,యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కోపాకుల చెరువును సందర్శించిన అధికారులు

### -వార్త కథనానికి స్పందన

చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త

చెన్నారవుపేట గ్రామంలో కోపాకుల చెరువును సంబంధిత అధికారులు మంగళవారం సందర్శించారు.చెరువు శిఖం భూములు అన్యాక్రాంతం అంటూ ఇటీవలే వార్త దినపత్రికలో కథనం వచ్చిన విషయం తెలిసిందే.ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో యంత్రాంగం తరలివచ్చారు.తాసీల్దార్ ఫణి కుమార్, నీటిపారుదల శాఖ డిఈ రాంప్రసాద్ ఏఈ సురేష్ ఆర్ఐ స్వామిలు శిఖం భూములను పరిశీలించారు.చెట్ల నరికివేత మట్టి తరలింపు భూముల ఆక్రమణ వంటి అన్ని విషయాలపైన పరిశీలన చేసి వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే సమగ్ర విచారణ చేపట్టి శిఖం భూములకు హద్దులు గురిస్తామని వారు పేర్కొన్నారు.అలాగే భూముల రికార్డులు పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 12 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 1971-74మధ్య డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు మంగళవారం కళాశాలలో విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి అధ్యక్షత వహించగా కళాశాల పూర్వ విద్యార్థి రాంరెడ్డి మాట్లాడారు. కళాశాలలో చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాలలో మంచి హోదాలో ఉన్నారని, చాలామంది అధ్యాపకులు, ఉపాధ్యాయులుగా, శాస్త్రవేత్తలుగా అనేకరంగాల్లో ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారని, కళాశాల పూర్వ విద్యార్థులు తమవంతు సహాయ సహకారాలు అందచేస్తామన్నారు. ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థులు తాము విద్య అభ్యసించిన సంస్థను మర్చిపోకుండా కళాశాలకు వచ్చి తమ అనుభవాలను పంచుకున్నారని, ఏమైనప్పటికీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో చదువుకోవడం అంటే గొప్ప అనుభూతి అన్నారు. కార్యక్రమంలో వీరసేనరెడ్డి, తిరుపతి, సుధాకర్, రామ్మూర్తి, పూర్వ విద్యార్థులు, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్ల రమేష్ పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా కాళేశ్వరం

కాళేశ్వరం, మార్చి 12, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం కాళేశ్వరం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారి ఆలయ అభజవృద్ధిలో భాగంగా తెలంగాణ టూరిజం జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆలయాన్ని సందర్శించారు. అనంతరం త్రివేణి సంగమం మెయిన్ ఘాట్, ఆలయ అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయ్యడానికి తహశీల్దార్ ప్రహ్లాద్, హరిత హోటల్ మేనేజర్ జక్కం సురేష్‌తో కలిసి టూరిజం అభివృద్ధికి కావలిసిన సమాచారాన్ని సేకరించి కాళేశ్వరం అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారులు శ్రీనివాస్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.






కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## ఎస్సై భవాని సేన్‌ను కలిసిన మద్దులపల్లి కాంగ్రెస్ నాయకులు

కాళేశ్వరం, మార్చి 12, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం మద్దులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం కాళేశ్వరం ఎస్సై భవాని సేన్‌ను పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యమ్రంలో పూతల సడువలి, సల్పులా రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన దూలం మల్లయ్య గౌడ్

మహాముత్తారం, మార్చి 12, ప్రభాతవార్త




మహాముత్తారం మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్‌ను మంగళవారం సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈమేరకు ఎస్సైకి వారు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారితో పాటు మాజీ ఉపసర్పంచ్ దయ్యాల మీన-బాపు, వార్డు సభ్యులు కొర్రళ్ల సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

మహాముత్తారం, మార్చి 12, ప్రభాతవార్త

మహాముత్తారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలంలో మంజూరైన కళ్యాణలక్ష్మీ చెక్కులను సంబంధిత లబ్దిదారులకు ఎంపిపి రత్నం సుబద్ర-సడువలి, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్యల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వారితో పాటు తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిటీసీ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కృతజ్ఞత సభకి తరలిన ఉద్యమకారులు

చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త



మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు కృతజ్ఞత సభకు తరలి వెళ్లారు. హైదరాబాద్ సందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభ మంగళవారం జరిగింది. ఇందుకు మండలం ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజవీరు. మండల అధ్యక్షులు ఉప్పునూతల లింగమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి విడుదల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు ముదుగుల సాంబయ్య, కోశాధికారి సింగారపు సునీల్ కుమార్, సహాయ కార్యదర్శి శీలం రాజు, నూకల ముత్తయ్య, బాలు తరలివెళ్లారు.

## తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

దుగ్గొండి, మార్చి 12,ప్రభాతవార్త



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని ఉద్యమకారులు పోరాటాలు చేశామని ప్రభుత్వం ఆదుకోవాలని మంగళవారం తెలంగాణ ఉద్యమకారులు దుగ్గొండి తహశీల్ధార్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు నర్సంపేట నియోజకవర్గం సభ్యులు బొనగాని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి అక్రమ అరెస్టను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే వరకు పోరాడినమన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూపాయలు 5లక్షలు ఇవ్వాలన్నారు. పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నేరవేర్చాలన్నారు. ఈ వినతిపత్రంలో బందెల సదానందం, కూస సుమన్, బైగాని శ్రీనివాస్, సాంబరాజు రాములు, తొగరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

చిట్యాల, మార్చి 12, ప్రభాతవార్త



ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సి ఐ మల్లేష్ ను కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు మర్యాద పూర్వకంగా మంగలవారం కలిశారు. పుష్ప బుచ్చనిచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యాదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, జిల్లా కార్యాదర్శి చిలుకల రాజ కొమురయ్య, ఎంపిటీసి దొబ్బెట అనిల్, సీనియర్ నాయకులు పింగిలి సతీష్ రెడ్డి, సర్వ శరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు చింత నిప్పుల మధు తదితరులు ఉన్నారు.

## జాతీయ వైద్య రత్న అవార్డు గ్రహీత సుంకు రమేష్‌ను ఘనంగా సన్మానించిన ఆదర్శనగర్ కాలనీవాసులు

కాటారం, మార్చి 12, ప్రభాతవార్త



జాతీయ వైద్య రత్న అవార్డు గ్రహీత సుంకు రమేష్ ను కాటారం ఆదర్శనగర్ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ.. డాక్టర్ సుంకు రమేఫ్ కరోన సమయంలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయం అన్నారు. అలాగే వారు స్వచ్ఛందంగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం ఆనందకర విషయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు తీసుకోవాలని కొనియాడారు. ఈ అవార్డు తీసుకోవడం మన కాలనీ వాసులకు ఎంతో గర్వకారణం అని వారి యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆదర్శ నగర్ కాలనీ అధ్యక్షులు ఆత్మకూరి కుమార్, బొమ్మన మల్లారెడ్డి, మడక లచ్చిరెడ్డి, ఎండి రజాక్, హట్కర్ రమేష్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల సతీష్, మధుకర్ రెడ్డి, గణపతి రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, రేపాల వేణుగోపాల్, సునీల్ రెడ్డి, శ్రీధర్, రాధిక, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## సదస్సుకు తరలి వెళ్ళిన మహిళలు

చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలం నుండి పలువురు మహిళలు హైదరాబాద్ తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మహిళా సదస్సు కార్యక్రమానికి చెన్నారావుపేటలోని మహిళా సంఘాల ప్రతినిధులు హాజరు అయినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి గోవిందరాజులు ఉదయం 6 గంటలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లైజనింగ్ ఆఫీసర్లుగా ఏపిఎం ముక్కెర ఈశ్వర్, సీసీ కట్టయ్య వ్యవహరించగా మండల సమైక్య అధ్యక్షురాలు కర్దూరి హైమ, లక్ష్మి, మమత, వివిధ గ్రామాల గ్రామ సంఘం ప్రతినిధులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సుజాత, మంజుల, శ్రీలత, వందమంది ప్రతినిధులు రెండు బస్సులలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మండల ఎస్సై ఆధ్వర్యంలో బస్సులకు ఎస్కార్ట్‌గా కళ్యాణి అరుణలను పంపడం జరిగింది.

## నీటి సరఫరా నిరంతరం కొనసాగాలి

చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త

గ్రామల్లో మంచినీటి సరఫరా నిరంతరం కొనసాగాలని మిషన్ భగీరథ ఎస్‌ఈ రాములు అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. ఆర్‌అండ్ బి రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామంలో మెయిన్ రోడ్డు వెంబడి పైప్ లైన్లు జెసిబితో త్రవ్వడం ద్వారా ధ్వంసం కావడం జరిగింది. అట్టి ప్రాంతాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచయతీలో సమావేశం ఏర్పాటు చేశారు. నీటి సరఫరా మాట్లాడి తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ వెంకటరామిరెడ్డి, డిఈ మంగిలాల్, రాధిక, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:




అర్హులైన ప్రతి ఒక్కరూ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోని ఆర్థికాభివృద్దిని సాధించాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరేన్స్ హాల్‌లో పీఎం విశ్వకర్మ యోజన పథకం పై ఇవిధ చేతి వృత్తులు, హస్త కళాకారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాదిక గుప్తా మాట్లాడుతూ వివిధ చేతి వృత్తిదారులకు, కళాకారులు ఆర్థికంగా ఎదగడానికి విశ్వకర్మ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. నైపుణ్యం మరింత మెరుగుపర్చుకొని విశ్వకర్మ పథకంతో ఆర్థికంగా ఎదిగేందుకు దోహదడుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం. హరిప్రసాద్, ఎంఎస్ఎంఈ అధికారి శివరాం ప్రసాద్, ఎల్డీఎం శ్రీనివాస, మెప్మా పీడీ భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థి నాయకునిపై అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదు

ప్రభాతవార్త-బాలసముద్రం:



అక్రమాలను ప్రశ్నిస్తునన విద్యార్థి సంఘ నాయకునిపై అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదని హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డికి వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. హనుమకొండ పరిధిలోని భీమారంలో గల బీసీ బాలికల స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ అవినీతిపై హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్‌రెడ్డికి ఫిర్యాదు అందించారు. బీసీ సంక్షేమ శాఖ విచారణ జరుపుతున్న తరుణంలోనే హాస్టల్ వార్డెన్ రేణుకుంట్ల ప్రియాంక తన అవినీతి, అక్రమాలు బయటపడుతాయనే ఉద్దేశంతో, తన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టడం సమంజనం కాదని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరిసంహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ

పరకాల, మార్చి 12, ప్రభాతవార్త



పరకాల మండల పరిధిలో మల్లకపేట గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న చెరువు పూడిక తీత పనికి వచ్చిన కూలీల హాజరును మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఏపిఓ ఇందిరతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి మస్టర్ ప్రకారం ఉన్నారా లేదా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్ చూపించిన కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు 272 చొప్పున వంద రోజులకు 27200.00 వస్తాయని తక్కువ పని చేస్తే అనవసరంగా నష్టపోతారని వివరించారు. అలాగే వంద రూపాయల పని చేస్తే 40 రూపాయల మెటీరియల్ పనులు మంజూరు అయి గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనికి వచ్చేలా చూడాలని కూలీలకు అవగాహన కల్పించారు. అనంతరం నర్సరీలను తనిఖీ చేసి నర్సరీలో కలుపు మొక్కలు తొలంగించి పరిశుభ్రంగా చేపించిన వాచర్, కార్యదర్శిని అభినందించారు. ఇప్పటి వరకు మొలకెత్తిన బ్యాగులలో స్థానిక విత్తనాలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన దోమ్మడి

పరకాల, మార్చి 12, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని సిఎస్ఐ కాలనీకి చెందిన దినసరి కూలీలు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని పోచంపల్లి గ్రామానికి కూలికి వెల్లివస్తుండగా చెన్నాపూర్ వద్ద కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను వేగంగా టిప్పర్ ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న 17మంది కూలీలు గాయాలపాలైన బొచ్చు సాంబలక్ష్మి, బోచ్చు కొమరమ్మ, బొచ్చు జయ, బోచ్చు పెద్ద లక్ష్మిలను మంగళవారం కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు దోమ్మటి సాంబయ్య పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన కాంగ్రెసన సీనియర్ నాయకుడు బొచ్చు చందర్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకునానరు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, ఒంటెరు సారయ్య, అనిల్, సదానందం, పసుల రమేష్, రఘుపతి, ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ తరలిన డ్వాక్రా మహిళలు

పరకాల, మార్చి 12, ప్రభాతవార్త



పరకాల పట్టణం నుండి సికింద్రాబాద్‌కు 100 మంది డ్వాక్రా మహిళలు తరలివెళ్లినట్లు ఎంపిడిఓ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ తదితర అంశాలపై మహిళా సంఘలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం క్రాంతి, విఓఏలు మహిళా సమైక్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన ఏసీపీ నందీరాంనాయక్‌ను కలిసిన కేయూ గిరిజన నాయకులు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 12 ప్రభాతవార్త :

వరంగల్ నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన నందీరాంనాయక్‌ను మంగళవారం కాకతీయ యూనివర్శిటీ గిరిజన నాయకులు, కాకతీయ యూనివర్శిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్, కంప్యూటర్ సైన్స్ హెచ్‌ఓడి డాక్టర్ రమేష్, గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజునాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఏసీపీ నందీరాంనాయక్‌ను శాలువాతో సన్మానించి విధి నిర్వహణలో ఇంకా ఉత్సాహంగా పనిచేయాలని శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో ఎన్‌ఐటీ పరిశోధక విద్యార్థి నాయకులు వినోద్ లోక్‌నాయక్, టీటీఎస్ఎఫ్ యూనివర్శిటీ అధ్యక్షులు వెంకట్‌నాయక్, నాయక్ కార్ వాషా అధినేత నరసింహనాయక్, ప్రేమ్‌నాయక్, అశోక్, వెంకట్, ఇంటర్నేషనల్ అత్లెటన ఆలోజి నాయక్, సుమనన, నవీన్, భద్ర ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త-పర్వతగిరి:



పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 96మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సింగులాల్, ఎంపీపీ కమల, తాసీల్ధార్ వెంకటపస్వామి, ఎంపీడీవో శంకర్, ఎంపీఓ శ్రీనివాసులు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు సర్వర్, ఎంపీటీసీ మహేంద్ర మాడుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ గోడ పత్రికను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



ఆరవ రాష్ట్రీయ పోషణ పక్షం-2024 కార్యక్రమాన్ని ఈ నెల 9నుండి 23 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా మంగళవారం సమీకృత జిల్లా అధికారులు కార్యాలయ సముదాయంలో పోషణ పక్వాడ గోడ పత్రికను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య యొక్క ప్రాముఖ్యత ,పోషకాహార ఆవశ్యకత గురించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ముఖ్యంగా హనుమకొండ అర్బన్ ప్రాంతాల్లో అవగాహన కార్యమ్రాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అఇకారి కే మధురిమ, సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎక్స్టెన్షన్ అధికారి పి. సింధు రాణి, పోషణ అభియాన్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ టి. సుమలత, సూపెర్వైజర్ కవిత, పోషణ అభియాన్ డీపీఏ స్వాతి, బ్లాక్ కో ఆర్డినేటర్ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పశ్చిమ అభివృద్ధిపై సెక్రెటరీయట్‌లో రాష్ట్ర అధికారులతో సమీక్షించిన జిల్లా ఇంచార్జి మంత్రి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గఅభివృద్ధిపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో మంగళవారం హైదరాబాద్ సెక్రెటేరియట్‌లో జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు పొంగులేటి శ్రీవివాస్ రెడ్డి, దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ, మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) రాష్ట్రఅధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సెక్రెటరీ దానం కిషోర్, ఈఎన్‌సి అధికారి శ్రీధర్, సెక్రటరియట్ అధికారులు పాల్గొన్నారు.



# నేడు రామచంద్రాపూర్‌లో సర్వర్ జయంతి

### పేదల పక్షాన పోరాడిన యోధుడికి నివాళులు

### తండ్రి స్మారకార్థం సర్వర్ చారిటబుల్ ట్రస్టు సేవలు

*ములుగు, మార్చి 12, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో స్వర్గీయ మహ్మద్ సర్వర్ జయంతి నేడు జరుగనుంది. పేదల పక్షాన పోరాడి అసువులు బాసిన యోధుడు సర్వర్ జయంతి వేడుకలు అతని కుమార్తె తస్లీమ మహ్మద్ ఘనంగా జరుపుకునేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. పేద ప్రజల ఆశాజ్యోతి బడగు బలహీన వర్గాల పక్షాన పోరాడిన యోధుడు మరో విప్లవ గ్రూపు నక్సల్స్ జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. పేద ప్రజల పక్షాన పోరాడి ప్రాణాలు కోల్పోయి నేటికి 27 సంవత్సరాలు కావస్తుంది. తన తండ్రి స్మారకార్థం తస్లీమా మహ్మద్ సర్వర్ చారిటబుల్ ట్రస్టు స్థాపించి ములుగు, భూపాలపల్లి జిల్లాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతుంది. రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన సర్వర్ ఓంకార్ స్థాపించిన ఎంసీపీఐ పార్టీలో చేరి సుమారు పదేళ్ల పాటు పేద ప్రజల పక్షాన పోరాటం చేశారు. గ్రామంలోని కొంత మందిని కూడగట్టుకొని భూపోరాటం, తునికాకు రేట్లు పెంచడం, ఎక్సైజ్ దాడులకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడుపడం జరిగింది. రామచంద్రాపూర్ గ్రామంలో పార్టీకి చెందిన రాష్ట్ర కార్యదర్శి సోమరాజన్న ఆధ్వర్యంలో సర్వర్ ఇంట్లో రాత్రి సమావేశం జరుగుతుండగా తన ప్రత్యర్థి నక్సల్స్ ఇంట్లోకి వచ్చి జరిపిన కాల్పుల్లో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమావేశానికి వచ్చిన ఎంసీపీఐ నాయకులకు కూడా తూటాలు పడి ప్రాణాపాయం నుండి బయట పడ్డారు. అప్పట్లో ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. తన తండ్రి మరణ సమయంలో చిన్న పిల్ల అయిన తస్లీమా తన తండ్రి స్మారకార్థం చారిటబుల్ ట్రస్టు నిర్వహించి పేద ప్రజలకు, అనాధలకు సహకారం అందిస్తూ సేవలందిస్తుంది.




# కేంద్రంలో రానున్నది మోడీ ప్రభుత్వమే

### బిజెపి తోనే ములుగు జిల్లా అభివృద్ధి

### గిరిజనులకు అభ్యున్నతికి కేంద్రం కృషి

### ఉన్నత విద్యావంతులు కానున్న గిరిజనులు

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్

*ములుగు, మార్చి 12, ప్రభాతవార్త :*

భారతదేశంలో త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని గెలిపించి నరేంద్రమోడీని ప్రధానమంత్రిగా చూసేందుకు ప్రజలు తహతహలాడుతున్నారని బిజెపి వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. బిజెపితోనే భారతదేశం సంపూర్ణాభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాలు, కులాలు, మతాల ప్రజల కోసం మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. దేశ ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోడీని ప్రజలు కోరుకుంటున్నారని, ప్రపంచ దేశాలు భారత్‌ను దిక్సూచిగా చూపిస్తున్నాయని అన్నారు.

బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు భారతదేశం ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా ఉందని, మోడీ ప్రధానమంత్రిగా అధికారంలోకి వచ్చిన పదేళ్లలో ఆర్థికంగా దేశం ముందుకు పోయిందని సంతోష్ తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామ మందిరం నిర్మించి దేశంలోనే మోడీ రికార్డు సృష్టించారని ఆయన పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపికి ఓటువేసి నరేంద్రమోడీని ప్రధానిగా ఎన్నికయ్యేలా చూడాలని ఆయన కోరారు.



**గిరిజన యూనివర్సిటీతో ములుగు అభివృద్ధి**

ములుగు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం శ్రీ సమ్మక్క సారలమ్మ పేరున ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్ అన్నారు. ఆదివాసీలు, లంబాడీ గిరిజనులతో పాటు పలువురికి ఉన్నత విద్య అందుబాటులో వచ్చిందని తెలిపారు. సుమారు 1000 కోట్ల రూపాయలు గిరిజన యూనివర్సిటీ కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వచ్చి ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు.

# పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

*వాజేడు,మార్చి 11, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మురుమూరు గ్రామంలో మంగళవారం వాజేడు పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామాల్లో యువత గంజాయి, గుడుంబా లాంటి నిషేధిత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని వాజేడు ఎస్ఐ వెంకటేశ్వర్లు యువతకు పిలుపునిచ్చారు. ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలు సరఫరా చేసినా, అమ్మినా పోలిసులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. బాల్య వివాహాలు చిన్న వయస్సులోనే ప్రేమ పేరుతో బంగారు భవిష్యత్ నాశనం చేసుకోకుండా ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించడానికి పోలీస్ శాఖ నుండి సహాయ, సహకారాలు ఉంటాయని పోలీసులు తెలిపారు. గ్రామస్థులు ప్రభుత్వ నిషేధిత విప్లవ సంఘాలకు, పార్టీలకు సహకరించవద్దని వాటికి సంబంధించిన వ్యక్తులు ఎవరైనా గ్రామాల్లో సంచరించినా, కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించిన పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ మరియు సిఆర్‌పిఎఫ్ బృంధాలు పాల్గొన్నాయి.



# సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కర్రి నాగేంద్రబాబు

*మార్చి12, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని రాజుపేటకు చెందిన కర్రి నాగేంద్రబాబు 2వ సారి ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మంగళవారం నియమించడం జరిగింది. తెలంగాణా రాష్ట్ర సోషల్ మీడియా విభాగంగా బాగంగా ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రాజుపేట గ్రామానికి చెందిన కర్రి నాగేంద్రబాబును ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డి నేటర్‌గా రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పట్టెం నవీన్‌కుమార్ నియమించడం జరిగింది. మంత్రి సీతక్క, కాంగ్రేస్ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళడంలో ముందున్నాడు.






# ఇంటి పన్నులు చెల్లించాలి

*ఆత్మకూరు,మర్చి ప్రభాతవార్త*



ఇంటి పన్నులు ప్రజలు సకాలంలో చెల్లించాలని ఆత్మకూరు ఎంపీవో చైతన్ కూమార్ అన్నారు. మంగళవారం, మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామాల కార్యదర్శులతో ఇంటి పన్నులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కపేట, నాగయపల్లి గ్రామాల్లో వంద శాతం ఇంటి, నల్లా పన్నులు వసూల్ చేసిన రెండు గ్రామాల కార్యదర్శులు, శ్రీకాంత్, సునిల్‌లను ఎంపీవో శాలువతో సన్మానించారు. ఈ అనంతరం చైతన్ కూమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి పన్నులు బాకాయిలు లేకుండా చెల్లించి సహకరించాలని కోరారు. ప్రతిగ్రామంలో వందశాతం పన్నులు వసూల్ చేయాలని కార్యదర్శులకు సూచించారు.

# ఆదర్శ దంపతులకు అభినందన వెల్లువ

### ఉపాధ్యాయ లోకానికి వారు ఆదర్శం

### జిల్లాలో విద్యావ్యవస్థకు కృషిచేస్తున్న వైనం

*ములుగు, మార్చి 12, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఆధ్వర్యంలో ములుగు జిల్లా విద్యావ్యస్థ పటిష్టానికి కృషిచేస్తున్న ఏఎస్ఓ అర్శం రాజు దంపతుల వివాహ వార్శికోత్సవం సందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. సమగ్ర శిక్షాభియాన్‌లో అర్శం రాజు ఏఎస్ఓగా గత మూడేళ్లుగా విధులు నిర్వర్తిస్తుండగా ఆయన సతీమణి వెంకటాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు విద్యాశాఖలో నిబద్ధతతో పనిచేస్తూ పలువురికి ఆదర్శ ప్రాయులవుతున్నారు. ములుగు విద్యాశాఖలో అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్‌గా పనిచేస్తూ జిల్లాలోని పాఠశాలలు సమర్ధవంతంగా నడిచే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

# కృష్ణ ప్రసాద్ కుటుంబానికి 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి

### తుడుందెబ్బ జిల్లా ప్రధానకార్యదర్శి చంద మహేశ్

*ములుగు, మార్చి 12, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా తాడ్వాయి మండలం వనవాసీ కళ్యాణ పరిషత్ హాస్టల్ ఉంటూ జిల్లా పరిషత్ హైస్కూలు ఇంద్రానగర్ తాడ్వాయి 8వ తరగతి చదువుతున్నటువంటి నిరుపేద ఆదివాసీ నాయకపోడు తెగ, ఏటూరునాగారం మండలం శంక రాజుపల్లి గ్రామానికి చెందిన పెద్ది కృష్ణ ప్రసాద్ సోమవారం రోజున స్కూల్ సమయంలో స్నేహితులతో కలిసి ఈతకు వెల్లి బావిలో పడి చనిపోయాడని తడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్ తెలిపారు. మృతుడి తండ్రి కేశవులు చనిపోయిన ఏడాది లోపే కుమారుడు చనిపోవడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగి పోయిందని అన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి రూ. 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యగం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై సమగ్ర విచారణ జరుపాలి

**-హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డికి వామపక్ష విద్యార్థి సంఘాల వినతిపత్రం**

*హసన్ పర్తి ప్రభాతవార్త:*

హనుమకొండ పరిధిలోని భీమారంలో గల బీసీ బాలికల స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికితీయడానికి విద్యార్థి సంఘం నాయకులు ఆర్టిఐ ద్వారా సంబంధిత బీసీ సంక్షేమ శాఖను కోరారు. అనంతరం హాస్టల్ అవినీతిపై హన్మకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీనిపై సంబంధిత బీసీ సంక్షేమ శాఖ విచారణ జరుపుతున్న తరుణంలోనే హాస్టల్ వార్డెన్ రేణుకుంట్ల ప్రియాంక తన అవినీతి, అక్రమాలు బయటపడుతాయనే ఉద్దేశంతో, తన అవినీతి అక్రమాలకు కప్పిపుచ్చుకోవడానికి ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషాబోయిన సంతోష్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం సమంజసం కాదని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ ఏసీపీ కే.దేవేందర్ రెడ్డికి భాషబోయిన సంతోష్‌పైన హాస్టల్ వార్డెన్ రేణుకుంట్ల



ప్రియాంక పెట్టిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్, పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు, యుఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్, నాయకులు వినయ్, రాజేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల కల నెరవేరింది

**కార్పొరేషన్ ప్రకటన హర్షణీయం**

**ఎండిఎఫ్ అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్**

*పోచమ్మ మైదాన్, మార్చి 12, ప్రభాతవార్త*



ఎన్నో సంవత్సరాల మున్నూరు కాపుల కల నేడు సాకారం అయినందుకు కార్పొరేషన్ ప్రకటన విడుదల కావడంతో ఎండిఎఫ్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది ఎడ్ల రవిపటేల్ మున్నూరు కాపు రాష్ట్ర నాయకులతో కలిసి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖకు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## విజయ సంకల్ప సమ్మేళనం సభకు బయలుదేరిన బిజెపి బూతు ఏజెంట్లు

*గుర్రంపోడ్, మార్చి 12, ప్రభాతవార్త:*



హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలంగాణ పర్యటనలో భాగంగా బూతు స్థాయి అధ్యక్షులు గుర్రంపోడ్ మండలం బిజెపి అధ్యక్షులు మామిడి వినోద్ సమక్షంలో వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ మోడీ పరిపాలనలో భారతదేశం ఎంతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు బిజెపి పార్టీకి ఆకర్షితులు అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు హాజరు కావడం జరిగింది.

## జనార్థన్‌రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్, మార్చి 12 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం పాల్వాయిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్వాయి జనార్థన్‌రెడ్డి అనారోగ్యంతో మరణించారు. మంగళవారం జరిగిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఈ కార్యక్రమంలో డిసిసి నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, సందిగారి బసవయ్య, చెరుకు అచ్చయ్యగౌడ్, సుర్కంటి సత్తిరెడ్డి, గోళి నరేందర్‌రెడ్డి, గడ్డం బాలక్రిష్ణ, పంజాల వెంకటేశం, బద్దం వాసుదేవరెడ్డి, రాములు నాయక్ తదితరులున్నారు.

## కోపాకుల చెరువును సందర్శించిన అధికారులు

**-వార్త కథనానికి స్పందన**

*చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త*



చెన్నారవుపేట గ్రామంలో కోపాకుల చెరువును సంబంధిత అధికారులు మంగళవారం సందర్శించారు. చెరువు శిఖం భూములు అన్యాక్రాంతం అంటూ ఇటీవలే వార్త దినపత్రికలో కథనం వచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో యంత్రాంగం తరలివచ్చారు. తాసీల్దార్ ఫణి కుమార్, నీటిపారుదల శాఖ డిఈ రాంప్రసాద్ ఏఈ సురేష్ ఆర్ఐ స్వామిలు శిఖం భూములను పరిశీలించారు. చెట్ల నరికివేత మట్టి తరలింపు భూముల ఆక్రమణ వంటి అన్ని విషయాలపైన పరిశీలన చేసి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే సమగ్ర విచారణ చేపట్టి శిఖం భూములకు హద్దులు గురిస్తామని వారు పేర్కొన్నారు. అలాగే భూముల రికార్డులు పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉద్యమకారుల సదస్సు హాజరైన నందికొండ ఉద్యమకారులు

*నాగార్జునసాగర్, మార్చి 12, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారులు హైద్రాబాదులోని బాగ్‌లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్‌ను మంగళవారం కలిశారు. వీరి ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సదస్సుకు హాజరైనారు. నందికొండ మున్సిపాలిటీ ఉద్యమకారులు కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చినటువంటి 250 గజాల స్థలాన్ని మరియు నెలకు రూ. 25వేలు ఫించన్ను ఉద్యమకారులకు ఆరోగ్య కార్డును అమలు చేసి ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభావత్ చంద్రమౌళి నాయక్, గుజ్జుల కొండలు, జానకిరెడ్డి, చాంద్‌పాషా, మధు, శివ నాగులు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*ఐనవోలు, మార్చి 12, ప్రభాతవార్త*



మండలంలోని పున్నేలు గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు రాయరాకుల పరమేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు బోధన చేశారు. మండల విద్యాశాఖ అధికారిగా కోట కావ్య, ప్రధానో పాధ్యాయురాలిగా నల్ల స్వప్నిక, ఉపాధ్యాయులుగా మిగత విద్యార్థులు వ్యవహరించి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ సంద ర్భంగా విద్యార్థుల ప్రతిభ పట్ల పలువురు ప్రశంసించారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడారు. సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుని కృషి ఎనలేనిదని అన్నారు.

## మహిళా సదస్సుకు బయలుదేరిన మహిళలు

*నడికూడ, ప్రభాతవార్త:*



మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించేందుకు మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో లక్ష మందితో నిర్వహించిన మహిళా సదస్సుకు నడికూడ మండలం నుండి మహిళలు బస్సులో బయలుదేరారు. నడికూడ ఎంపిపి మచ్చ అనసూర్య జెండా ఊపి ప్రారంబించారు. ఎంపిడిఓ శ్రీనివాస్, ఎపిఎం రమాదేవి, సీఆర్పిలు, స్వయం సహాయక గ్రూపు మహిళలు ,సీఓలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పథకం పేదలకు వరం

**జిల్లా ఓ.డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్ గోల్కొండ సదానందం**

*నడికూడ, ప్రభాతవార్త:*

ఇందిరమ్మ రాజ్యంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను అమలుకు కృషి చేస్తున్నారని, ఆరు గ్యారంటీల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంబించడం పేదలకు వరమని జిల్లా ఓ.డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్ గోల్కొండ సదానందం అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హడావుడిగా గృహలక్ష్మి పథకం ప్రారంబించడాన్ని ఆయన విమర్శించారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం ఆమోదం

*పోచమ్మ మైదాన్, మార్చి 12, ప్రభాతవార్త*

కొత్త రేషన్‌కార్డుల జారీకి తెలంగాణ కేబినేట్ మంగళవారం ఆమోదం తెలిపింది. అర్హులైన వారందరికి తొందరలోనే తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. రేషన్‌కార్డు లేకుండా ఆరోగ్యశ్రీ అమలుకు కూడా కసరత్తు చేస్తున్నారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు అందించాలని రాష్ట్ర క్యాబినేట్ తీర్మానించింది. అలాగే 16 బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని క్యాబినేట్ తీర్మానించింది.

# ఎమ్మెల్యే రేవూరిని విమర్శించే స్థాయి చల్లాకు లేదు

**-పార్టీ మారకుండా ఉంటావా ధర్మారెడ్డి**

**-బిఆర్ఎస్ పార్టీలో ఎంపీ అభ్యర్థుల కరువు**

**-పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి**

*పరకాల, మార్చి 12, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీని,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే చల్లాకు లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు.పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీను ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పాలని పార్టీ మారిన వారితో పార్టీకి నష్టం లేదని విమర్శిస్తున్న చల్లా ధర్మారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాది పార్టీలో పనిచేసిన తెలంగాణ సాధించిన తర్వాత నీ స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాన పార్టీలో చేరిన ధర్మారెడ్డి నీవు పార్టీ మారిన వారిని విమర్శించడం విడ్డురమని అన్నారు. ఏ పని చేసినా నీ స్వార్థం కోసమే ప్రారంభించి నీ అనుచరులకు కట్టబెట్టిన ఘనత నీదని పరకాల అభివృద్ధి కాకుండా నిరోధించిన వ్యక్తి ఎవరంటే పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని ఆగ్రహించారు.ఎక్కడ ఖాళీ స్థలం కనబడ్డ కబ్జా చేస్తూ వేల కోట్ల ఆస్తులు సంపాందించిన ధర్మ రెడ్డిని ప్రజలందరూ బొంద పెట్టారని అన్నారు.శ్రీనివాస కాలనీలో కాలనీ కన్నా 6 ఫీట్ల ఎత్తు సైడ్ డ్రైనేజీ కాల్వను పెంచడం వర్షాకాలంలో శ్రీనివాస కాలనీ పరిస్థితి నీళ్లలో మునిగి పోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావ డంతో నీళ్ల నిధులు ఇవ్వట్లేదని విమ ర్శిస్తున్న ధర్మారెడ్డి మీ ప్రభుత్వంలో లక్ష కోట్లు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వలన ఎవరికి ఉపయోగపడిందని కమీషన్ కోసం కక్కుర్తి పడి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాణ్యత లేని ప్రాజెక్టును నిర్మించి ప్రజల ఆస్తిని కొల్ల గొట్టాడని అన్నారు.ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయలేదని విమర్శి స్తున్న ధర్మారెడ్డి వందరోజులు కాకముందుకే తెలంగాణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కనపడతలేవా అని ప్రశ్నించారు.మీ ప్రభుత్వంలోఎవరైనా డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చారా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభు త్వంలో నియోజక వర్గంలో ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచ్ 50 నుండి 80లక్షల అప్పులపాలై ఆవేదన చెందుతున్న విషయం మీకు తెలవదాని వారం దరినీ ముంచిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి అని సర్పంచులు తిట్టుకుంటున్నారని అన్నారు. ధర్మారెడ్డి వలన పరకాల తీవ్ర నష్టాల్లో ఉన్నదని గ్రహించి ప్రజలు పరకాల ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాష్ రెడ్డిని గెలిపించుకున్నారని అన్నారు. ఎమ్మెల్యేరేవూరి ప్రకాస్ రెడ్డి సామాన్య ప్రజలకు నాయ్యం చేసే వ్యక్తి అని ఆయన నర్సంపేటను ఎంతో అభివృద్ధి చేశాడని,ఇకనుండి పరకాల కూడా ఎంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏ ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిరుద్యోగులు ఎంతో మంది ఆత్మహత్య చేసుకున్నారని కేసీఆర్ 10 ఏళ్లు పరిపాలిస్తే 50 సంవత్సరాల అభివృద్ధి వెనుకకు పోయిందని అన్నారు.ఇంకోసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే చల్లా ధర్మారెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు.ఈ సమావేశంలో పరకాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, ఒంటేరు సారయ్య, ఏకు ంరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోల్గూరి రాజేశ్వరరావు, ఒంటేరు రామ్మూర్తి , పసుల రమేష్, నల్లెల అనిల్, మార్క రఘుపతి, కోడపాక కర్ణాకర్, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పావుశెట్టి వెంకన్న, పల్లెబోయిన శ్రీనివాస్, గూడెం కృష్ణమూర్తి, నారగోని కుమార స్వామి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

*జనగామ టౌన్, మార్చి12 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, మంగళవారం పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 4234మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, మంగళవారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 4234మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యార్థుల సంఖ్య 3224ఉండగా 3172మంది విద్యార్థులు మాత్రం హాజరయ్యారని, 52మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 1109మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1062మంది విద్యార్థులు హాజరు కాగా, 47మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 4333మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4234మంది విద్యార్థులు హాజరు కాగా, 99మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 97.72శాతం మంది హాజరైనట్లు తెలిపారు. మంగళవారం పరీక్షలకు డీఐఈవో బైరి శ్రీనివాస్ దేవరుప్పుల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడకండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సంద ర్శించగా, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మోడల్ జూనియర్ కాలేజీ, టీఎస్ డబ్ల్యు ఆర్‌జేసీ కళాశాలలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు నర్మెటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జనగామలోని ప్రెస్టన్ జూనియర్ కాలేజీతోపాటు జనగామలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల, తేజస్వీ జూనియర్ కళాశాలలను సందర్శించారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి : ఎమ్మెల్యే

*తొర్రూరు,మార్చి 12,ప్రభాతవార్త*

తొర్రూరు మున్సిపాలిటీనీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దేంకు కృషి చేస్తానని పాలకుర్తి నియోకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.మంగళవారం పురపాలక సంఘం చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన 2024-25 సాధారణ బడ్జెట్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరైనారు.ఈ సందర్భంగా పాలక మండలి మున్సిపల్ చైర్మన్ ఎమ్యెల్యేకి స్వాగతం పలికారు.సమావేశంలో మున్సిపాలిటికి వచ్చే ఆదాయ వ్యయాలకు సంబంధించిన నివేదికను కమిషనర్ శాంతి కుమార్ ప్రవేశ పెట్టారు.ఈ నివేదికపై ఎమ్యెల్యే సుధీర్ఘంగా చర్చించారు.అదేవిధంగా వార్డుల వారిగా 2024-25 సంవత్సరానికి గాను వివిధ అభివృద్ధి పనులపై పాలక మండలిలో చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.39కోట్ల19లక్షల బడ్జెట్ ప్రవేశపెట్టడం అభినంద నీయమన్నారు.ఈ నిధులను ప్రజలకు అవసరమయ్యే విధంగా ఖర్చు చేయాలని కౌన్సిలర్లకు సూచించారు.వేసవి దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రజలకు త్రాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మున్సిపల్‌లో సిబ్బంది తక్కువగా ఉండడం వల్ల శానిటేషన్ సిబ్బందిని



పెంచుటకు ప్రభుత్వానికి తెలియజేస్తాను అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో తొర్రూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాస రావు,భూసాని రాము,తూనం రోజా,తూర్పాటి సంగీత రవి,పేర్ల యమున,సునీత జైసింగ్,గజానంద్,రేవతి,కర్నె నాగజ్యోతి నాగరాజు, కొలుపుల శంకర్,గుగులోత్ శంకర్,కోఆప్షన్ సభ్యులు ఎండీ జలీల్, జలకం శ్రీనివాస్,గుండాల యాకంత నర్సయ్య,ఏఈ రంజిత్, అధికారులు శ్రీనివాసరావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం వాయిదా

*గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త*

ఈనెల 13న గూడూరులో నిర్వహించ తలపెట్టిన బిఆర్ఎస్ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం కొన్ని అనివార్య కారణాల రీత్యా వాయిదా వేయడం జరిగిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. పార్టీ శ్రేణులు గమనించి సహకరించాలని కోరారు.

## ఒక్క సీసీ కెమెరా వంద
# పోలీసులతో సమానం

**-వీళ్ళు డ్యూటీ చేయరు -కెమెరాలు పనిచేయవు**

**-వందకు ఫోన్ చేయండి**

*ప్రభాతవార్త-పరకాల:*



పరకాల పోలీస్ స్టేషన్ వ్యవస్థ ఆస్తవ్యస్థంగా మారింది.ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వారికి 100కు ఫోన్ చేయండి అనడం పరిపాటిగా మారింది.ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానం అనేది పోలీసుల భాష.అవి పనిచేయని పరిస్థితిలో ఉన్న స్థానిక పోలీసులు డ్యూటీ చేయరు.పరకాలలో అమర్చిన సీసీ కెమెరాలు అనేకచోట్ల పనిచేయడం లేదు.పోలీసులు విధులు నిర్వహించం లేదు.బాధితులు ఎదరైనా పోలీస్ స్టేషన్‌కు వెళితే 100కు ఫోన్ చేయండి అని సమాధానం ఇస్తారు.దానికి ఫోన్ చేస్తే రెస్పాన్స్ ఉండదు.పరకాల ఠాణాలో ఎట్టికి పోలీసులు పనిచేస్తున్నారా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.ఈ కాంగ్రెస్ పాలనలోనైనా పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి అర్థమే లేకుండా పోయింది.కేవలం కుర్చీలకే పరిమితమైన స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఎస్ఐలు కూడా కుర్చీలకే పరిమితం.క్యాట్ పార్టీలు పబ్బం గడుపుకోవడం.ఇది పరకాల పోలీస్ స్టేషన్ వైభవం.ముఖ్యమంత్రి గారూ...పరకాల పోటీస్ స్టేషన్ పై జర దృష్టి సారించారు.!

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలి

**-రాష్ట్ర మంత్రిని కోరిన ఎమ్మెల్యే మురళీనాయక్**

*మహబూబాబాద్,మార్చి12,ప్రభాతవార్త*



ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌక ర్యాలు కల్పించాలని మంగళ వారం రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామో దర రాజ నర్సింహను మహబూ బాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రిలో పొడిగింపు కోసం ఐదు డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రికి పరికరాలతో పాటుగా ఫర్నిచర్ సరఫరా ఏర్పాటు చేయాల న్నారు. ఆరోగ్యశ్రీకి సంబందించి పెండింగ్‌లో ఉన్న రూ.98,25,760 రూపాయలను మంజూరు చేయించాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి తొడ్పాటు అందించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు.

# ముస్లిం సొదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

*మహబూబాబాద్,మార్చి12,ప్రభాతవార్త*

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లాలోని ముస్లిం సొదరులకు మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ రంజాన్‌మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సొదరులు చేసే ఉపవాస దీక్షలు వారి మనసుకి, ప్రశాంతతకి, ఆరోగ్యానికి మరింత శక్తిని ఇవ్వాలని అన్నారు. విశిష్టత, సేవా దృక్పథానికి, సహానానికి ప్రతీకగా రంజాన్ పండుగను జరుపుకోవడం సంతోష కరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని సహాయ సహ కారాలు అందించాలని అధికారులను ఆదే శించినట్లు తెలిపారు.



# నీటి విడుదలపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే

*పాలకుర్తి, మార్చి12 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలోని మిషన్ భగీరథ గెస్ట్‌హౌస్‌లో రైతులకు ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి నీళ్ల విడుదలపై అధికారులతో చర్చించినట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియోజవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి నీళ్ల విడుదలయ్యాయని తెలిపారు. అసత్య ప్రచారాలు మానుకోవాలని, ప్రజలు మిమ్ములను తిరస్క రించినా మీ తీరు మారడంలేదన్నారు. రైతులకు నేటి ఉదయం వరకు నీళ్ల అందిస్తామని రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని,



సాగునీరు అందించే బాధ్యత మాదని, ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి పది సంవత్సరాలు అధికారం ఉన్నప్పుడు రైతుల మీద గతంలో లేని ప్రేమ ఇప్పుడే గుర్తుకు వచ్చిందా అని ఎద్దేవా చేశారు. ప్రజలకోసం పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వంపై ధర్నాలు, రాస్తారోకోలు చేసి బీఆర్ఎస్ పార్టీ వారు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, మా ప్రభుత్వం ప్రజలకోసం ఎన్నుకోబడిన ప్రభుత్వం అన్నారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో సాగునీటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వారికి ఎమ్మెల్యే సూచించారు. రైతులు ఇబ్బందులకు గురికాకూడదని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, టీపీసీసీ మాజీ కార్యవర్గ సభ్యులు గంగు కృష్ణమూర్తి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు పాల్గొన్నారు.

# లోకసభ ఎన్నికల నిర్వహణకు అధికారయంత్రాంగం సిద్ధం కావాలి

**-ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరేలా కార్యక్రమాలు చేపట్టాలి**

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 12 ప్రభాతవార్త*

త్వరలో జరిగే లోకసభ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధం



కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు అశ్వినితానాజీ వాఖేడే, సంధ్యారాణి, డీఆర్వో, ఆర్డీవోలతో కలిసి జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈసందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారు చేసుకోవాలని, ఓటరుజాబితా సవరణ, పోలింగ్‌కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, మొదలగు అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించా లన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటుహక్కు కల్పించాలని, జిల్లాలోని ప్రతీ పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలించి అవస రమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయా లన్నారు. ఓటరుజాబితా సవ రణలో మరణించిన వ్యక్తుల, శాశ్వ తంగా తరలివెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించా లన్నారు. ఓటరు జాబి తాలో వచ్చే మార్పులపై ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తు వారికి సమాచారం అందించాలని సూచిం చారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచిం చారు. రాబోయే ఎన్నికల నిర్వహణకోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బందిని సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథనయంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే



వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. ఇంటివద్ద ఓటుహక్కు వినియోగం, ఓటుహక్కు కల్పించేందుకు ఏర్పాట్ల ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. దివ్యాంగులకు రవాణా సదుపాయాలు కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలన్నారు. ఎన్నికలలో పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యాసంస్థల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాల యాలలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరేవిధంగా వినూత్న రీతిలో కార్య క్రమాలు అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎన్నికల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోజురోజుకు దిగజారుతున్న మిర్చి ధర

*మొదటి పేజి తరువాయి :*

*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

కాయకష్టం చేసి నిద్రాగారం లేకుండా రైతులు పండించిన మిర్చిపంట రోజురోజుకు దిగజారిపోతుంది.. ఒక పక్క రైతులు వేలకు వేల రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టగా కొందరి రైతుల పంటలు పురుగు దోమకాటులతో చేతికందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మరికొంతమంది రైతులకు పంటచేతి ఖర్చు నా కూడా కనీస మద్దతు ధర లేక పెట్టిన పెట్టుబడి వస్తే సరిపోద్దనుకుంటే వచ్చిన పంటను అమ్మకానికి పెట్టగా మార్కెట్లో కనీస మద్దతు లేక రైతులు తల పట్టుకుంటున్నారు. మొదట్లో రైతులు పంటల చేతులకు రాకముందుకు ఉన్న ధర వారు పండించిన పంట చేతికి వచ్చాక కనీస ధర లేకపోవడం గమనార్హం గా మారింది. ఇకనైనా రైతులకు మద్దతు ధర కల్పించి ఆదుకుంటే బాగుంటుందని అంటున్నారు. ఇదిలా ఉండగా వచ్చిన దానికి సచ్చిందే కట్నం ఉన్నట్లుగా కొంతమంది రైతులు పండించిన మిర్చి పంటలను మార్కెట్‌కు తీసుకొస్తే దళారుల చేతుల్లో ప్రభుత్వం అమలుచేసిన ధరకంటే తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారని అక్కడున్నటువంటి రైతుల సమాచారం. ఇకనైనా మార్కెట్ కమిటీ దృష్టిపెట్టి రైతులకు తగినంత జరిగేలా చూడాలని కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారిలో భాగంగా సోమవారం ప్రభుత్వం అమలు చేసిన ధరలపట్టిక వివరాలు ఇలా ఉన్నాయి. గత వారం రోజుల కంటే ఈ రెండురోజులలో తేజరకం మిర్చికి రూ.20,200 నుంచి 18,500లకు పడిపోయింది. వండర్ హాట్ రూ.17వేలు, యుస్341కి రూ.16,500లకు పడిపోయింది. ఇదిలా ఉండగా దేశీరకం మిర్చికి మాత్రం గత వారంరోజుల కంటే ఈ రోజు రూ.32వేల నుంచి రూ.36వేలకు పెరిగింది.

# కరీంనగర్ కథన బేరి భారీ బహిరంగ సభకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు

**-మండల అధ్యక్షులు పిట్టల మహేందర్**

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*

ఎల్కతుర్తి మండలంని వివిధ గ్రామాల నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తంగేడ శాలిని మహేందర్, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్, గ్రామ అధ్యక్షులు మేకల బాబు, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి సంపత్‌రావు, బీపి కొమురయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన కొమురయ్య, వేముల సమ్మయ్య, హింగే శివాజీ, నడిపెల్లి ప్రేమ్ సాగర్‌రావు, సాతూరి ప్రహల్లాద్ రావు, శ్రీపతిరావు, ఏంజాల కృష్ణ, సాయి, వేముల శివకుమార్, శ్రీధర్ రావు, సల్పాల కుమారస్వామి, పుల్లింటి శ్రీనివాస్, మొలుగురి జేమ్స్ దాసరి కుమారస్వామి, వడ్డేపల్లి రాజ్‌కుమార్ తదితరులు తరలివెళ్లారు.





# వరంగల్ వార్త

## గుమ్మడి దొడ్డిలో పర్యటించిన డిఎం అండ్ హెచ్ఓ

*వాజేడు,మార్చి 11, ప్రభాతవార్త:*




మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో వైద్య సిబ్బంది మంగళవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. గత కొన్ని రోజులుగా గ్రామంలో జ్వరాలతో, కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారిని జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య పర్యటించి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలోని ఇప్పగూడెం, సుందరయ్య, కాలనీల్లో కూడా ఇంటింటి సర్వే నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పుల వంటి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి తక్షణమే వైద్యం అందించాలని సూచించారు. గ్రామంలో దగ్గు, జలుబు మరియు జ్వరం ఉన్న వ య్కతులు మాస్కులు ధరించడంతో పాటు భౌతిక దూరం పాటించాలని సూచించారు. ప్రతి రోజు వైద్య సిబ్బంది సర్వే నిర్వహించి ఎప్పటికప్పుడు నివేధికలు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిపి స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్లు డా. మహేంద్ర, డా.అభినవ్, డా. రాహెల్, సూపర్‌వైజర్ కోటి రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సివి రామన్ టాలెంట్ టెస్ట్‌లో స్కూల్ విద్యార్థికి మొదటి స్థానం

**సిద్ధార్థ్‌రాజ్‌ను అభినందించిన స్కూల్ యాజమాన్యం**

**ప్రిన్సిపాల్, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**

*పోచమ్మ మైదాన్, మార్చి 12, ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని దేశాయి పేట రోడ్డులో గల సంఘమిత్ర టెక్నో స్కూల్‌లో మూడో తరగతి చదువుతున్న విద్యార్థి కందికొండ సిద్ధార్థ్ రాజ్ రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 27న జరగిన సుచి రిండియ సివి రామన్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయి 4వ ర్యాంక్, వరంగల్ జిల్లాలో మొదటి ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం పాఠశాల కర స్పాండెంట్ మహేందర్, వెంకట రెడ్డి ఆధ్వర్యంలో సిద్ధార్థ్‌ను అభి నందించారు. ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్‌లో అవార్డులు ఇవ్వనున్నట్టు సుచిరిండియ సివి రామన్ వారు తెలిపారు. సిద్ధార్థ్ రాజ్ ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష రాసి జిల్లాలో మొదటి ర్యాంకు రావడం గర్వకారణమని కరస్పాండెంట్ మహేందర్ అన్నారు. సంఘమిత్ర టెక్నో స్కూల్‌లో పేద విద్యార్థులకు అందుబాటులో ఉన్నతమైన చదువు అందిస్తున్న పాఠశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థి సిద్ధార్థ్ రాజ్ మాట్లాడుతూ సంఘమిత్ర టెక్నో స్కూల్ కరస్పాండెంట్ మహేందర్, వెంకటరెడ్డి, అలాగే అధ్యాపకుల ప్రోత్సాహంతోనే మొదటి ర్యాంకు సాధించినట్టు తెలిపారు.




# ఎండిపోతున్న పంటలకు నీళ్లివ్వండి

*బచ్చన్నపేట, మార్చి12 ప్రభాతవార్త :*

ఎండిపోతున్న పంటలను రైతులు కాపాడుకునేందుకు వెంటనే సాగునీరు అందించాలని రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం సరిపడ సాగునీటిని అందుబాటులో ఉంచిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని, కర్షకులు కొత్తబోర్లు వేయిస్తు అప్పులపాలవుతున్నారన్నారు. వ్యవసాయ బావుల్లో పూడికతీత పనుల్లో నిమగ్నమ య్యారన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలుగ్రహించి రాజకీయాలు కాకుండా



రైతుల ప్రయోజనాలపై ప్రభుత్వం దృష్టిసారించాలన్నారు. తగిన పరిష్కారం చూపకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమం ప్రారంభిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఎంపీటీసీ సభ్యుడు కర్ణాల వేణుగోపాల్, మండల కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, యూత్ మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, మాజీసర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, నాయకులు కృష్ణంరాజు, సిద్దిరాంరెడ్డి, సందీప్, రమేష్, జావద్, సిద్దులు పాల్గొన్నారు.

## జిల్లా సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌గా దాసరి క్రాంతి

*జనగామ టౌన్, మార్చి12 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా దాసరి క్రాంతిని నియమిస్తు టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ ఉత్తర్వులు జారీచేశారు. సోషల్‌మీడియా విభాగానికి కొత్త జిల్లా కోఆర్డినేటర్ల నియామకానికి గాను టీపీసీసీ సోషల్‌మీడియా చైర్మన్ ఆమోదం తెలిపారని, ఇది తక్షణం అమలులోకి వస్తుందని తెలిపారు. అదేవిధంగా కొత్తగా నియమించబడిన కోఆర్డినేటర్లకు అభినందలు తెలియచేశారు. ఈసందర్భంగా జనగామ జిల్లా సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌గా నూతనంగా నియమించబడిన దాసరి క్రాంతి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కోఆరినడనేటర్ నవీన్‌పెట్టం, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి సింగపురం ఇందిర, కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియచేశారు. జనగామ జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరేవిధంగా సోషల్‌మీడియాను బలోపేతం చేస్తానని దాసరి క్రాంతి తెలియచేశారు.

## తహసీల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీచేసిన ఆర్డీవో

*దేవరుప్పుల, మార్చి12 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ కొమురయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మండల ప్రజలు భూ తదితర సమస్యలపై కార్యాలయానికి వచ్చిన వెంటనే సమస్య పరిష్కారం చేసే విధంగా చూడాలని తహసీల్దార్ హుస్సేన్‌కు సూచించారు. భూమి కొలతల విషయంలో మండల సర్వేయర్‌తో మాట్లాడి సిబ్బందికి తగు సూచనలు చేసి సిబ్బందిని సమయపాలన పాటించాలని సూచించారు. ఈసమావేశంలో నాయబ్ తహసీల్దార్ నవీన్‌కుమార్, మండల ఆర్ఐ రాజు, ఆంధ్రయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*తరిగొప్పుల, మార్చి12 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలో పోతారం గ్రామం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుడు ముచ్చల వెంకటరమణ మాట్లాడుతూ తరగతి గదిలో నిర్మాణం అయ్యే భవిష్యత్‌ను విద్యార్థులు కృషి, శ్రమ పట్టుదలతో చదివి బావి భారత పౌరులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, సుజాత, రవి, సిద్దారెడ్డి పాల్గొన్నారు.



## విజయసంకల్ప సభకు బయలుదేరిన బీజేపీ శ్రేణులు

*తరిగొప్పుల, మార్చి12 ప్రభాతవార్త :*



కేంద్రమంత్రి అమిత్‌షా పాల్గొననున్న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే భారీ సంకల్ప సబకు మండలకేంద్రం నుంచి బీజేపీ శ్రేణులు మంగళవారం బయలుదేరారు. ఈసందర్భంగా బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీతో బూరనర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని, అందుకుగాను ప్రతీ కార్యకర్త కంకణ బద్దుడై పనిచేయాలని, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపిన మన ప్రభుత్వం మన మోడీ అనే నినాదంతో ప్రతీ ఒక్కరూ భారతీయ జనతాపార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పబ్బోజు రామ్‌బ్రహ్మచారి, కొన్నెరాజు, ఏడెల్లి రాం నరసింహారెడ్డి, పోగుల ఎల్లయ్య, సుధాకర్, పెద్దబోయిన రాజు, శ్రీకాంత్, నాగభూషణం, రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లు విడుదల చేయాలని జాతీయరహదారిపై ధర్నా

### రైతుల మీద రాజకీయం సరికాదు

### -బీఆర్ఎస్ జిల్లానాయకులు పల్లాసుందర్‌రాంరెడ్డి

*దేవరుప్పుల, మార్చి12 ప్రభాతవార్త :*



దేవరు ప్పుల మండలం జనగామ-సూర్యాపేట జాతీయ రహదారి దేవరుప్పుల ప్రధాన చౌరస్తాలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చసిన ధర్నాలో జిల్లానాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతుల పంటపొలాలు ఎండిపోకుండా దేవాదుల నీళ్లు వెంటనే విడుదల చేయాలని, అవగాహన లేని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పంటపొలాలు ఎండిపోవడానికి కారణం అయినయందని, ఎండిన పంట పొలాలకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం అందచేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ నాయకత్వంలో, ఎర్రబెల్లి దయన్న సారథ్యంలో చెరువులన్నీ నీళ్లతో పంటచేలు పచనచగా కళకళలాడేవి అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కరువును తెచ్చినీళ్లు లేని చెరువులు, ఎండిన పంటచేళ్లతో సుభిక్షంగా ఉన్న తెలంగాణను మళ్లీ ఎడారిగా మారుస్తుందని, తక్షణమే దేవాదుల నీళ్లు కాలువల ద్వారా చెరువులను నింపాలని, అలాగే ఎండిన పంటకు నష్టపరిహారం అందచేయాలని, రైతుల రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్‌చేశారు. ఈధర్నాలో బస్వ మల్లేశం, చింతరవి, ఏల సోమసుందర్, సోమయ్య, రాంసింగ్, హనుమంతు, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రూప్-I ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

*జనగామ టౌన్, మార్చి12 ప్రభాతవార్త :*

గ్రూప్-1 ఉచిత శిక్షణకోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు నేటి (బుధవారం)నుంచి తరగ తులు ప్రారంభించనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.పి. వి.ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రం (బీసీ స్టడీ సర్కిల్) జనగామ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 13నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలియచేశారు. ఈనెల 11న గ్రూప్ 1 ఉచిత శిక్షణకోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 13వ తేదీనుంచి తరగతులు ప్రారంభించనున్నట్లు స్టడీసర్కిల్ డైరెక్టర్ ప్రసాద్ తెలిపారు. వరంగల్, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్‌నగర్, జనగామ జిల్లాకు చెందిన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన వివరించారు. డిగ్రీ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపికచేయడం జరిగిందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు నేరుగా స్టడీ సర్కిల్‌లో ఉదయం 10గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 0870-2571192 / 040-2407118 / 040-277077929 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరునికి సువర్ణపుష్పాలతో అష్టదళ పాదప్మారాధన సేవ

*చిల్పూర్, మార్చి12 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీ బుగులు వేంకటేవ్వరస్వామి వారి సన్నిధిలో మంగళవారం పురస్కరించుకుని స్వామివారికి సువర్ణపుష్పాలతో అష్టదళ పాదపద్మారాధన సేవ, పూజలు నిర్వహించారు. ఈ పూజలో భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఉన్న భూ వివాదాలను పరిష్కరించాలి

*రఘునాథపల్లి, మార్చి12 ప్రభాతవార్త :*



రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం గతంలో ధరణిలో దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీ లించి పారదర్శకంగా భూ సమ స్యలను పరిష్క రించాలని జనగామ ఆర్డీవో కొమురయ్య అన్నారు. ధరణి స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంను ఈనెల 14నుంచి 17వరకు ప్రభుత్వం పొడిగించిందని, ఇందులో భాగంగా ఆర్డీవో మంగళవారం తహసీల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా దరఖాస్తు వివరాలు తెలుసుకుని పెండింగ్ దరఖాస్తులను ఈనెల 14వరకు పూర్తిచేయాలని తహసీల్దార్ యుగంధర్‌ను ఆదేశించారు.

# ఆదర్శంగా నిలిచిన ఆర్టీసీ కండక్టర్ జానీపాషా

*నర్సంపేట, మార్చి 12,ప్రభాతవార్త*

నర్సంపేట డిపోకి చెందిన ఆర్టీసీ బస్సులో ఎక్కిన ప్రయాణికురాలి 50వేల నగదు, 5తులాల బంగారం,3తులాల వెండి, 3 స్మార్ట్ ఫోన్లు మొత్తం 4లక్షల విలువ చేసే సొమ్మును ఓ దొంగ బస్కెక్కిన ప్రయాణికురాలి నుండి కాజేస్తే వెంటనే అప్రమత్తమైన నర్సంపేట డిపోకి చెందిన కండక్టర్ జానీపాషా పోలీస్‌ల సహాయంతో ఆ ప్రయాణికురాలికి అందజేసి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. పూర్తి వివరాలలోకి వెలితే...నర్సంపేట డిపోకి చెందిన టిఎస్ 03జెడ్ 0534 నెంబర్ గల ఎక్స్‌ప్రెస్ బస్సు నర్సంపేట నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్డు వరకు సోమవారం బయలు దేరింది. హనుమకొండ బస్టాండ్‌లో డ్రైవర్ సంపత్ రావు పాయింట్ మీద వేయగానే బస్సులో



సుమారు 90 మంది ప్రయాణికులు బస్కెక్కారు. ఉన్నట్టుండి అందులో ఓ ప్రయాణికురాలు 50వేల నగదు, 5తులాల బంగారం, 3తులాల వెండి 3స్మార్ట్ ఫోన్లతో కలిగిన బ్యాగ్‌ను క్రింది భాగంలో ఓ దుండగుడు కత్తిరించి సీట్ క్రింద దాచాడు. అట్టి విషయాన్ని కండక్టర్ జానీ పాషాకు చెప్పగానే వెంటనే అప్రమత్తమైన కండక్టర్ ఆలస్యం చేయకుండా 100కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఆలస్యం చేయకుండా బస్సులోనున్న ఒక్క ప్యాసింజర్‌ను బయటికి పోకుండా ప్రతి ఒకరిని తనిఖీ చేశాడు. ఎవరి దగ్గర సొమ్ము, నగలు దొరకక పోవడంతో బస్కెక్కి వెతకగా కత్తిరించిన బ్యాగ్‌తో పాటు 50వేల నగదు, 3లక్షల 50వేల విలువ చేసే బంగారం, వెండి, స్మార్ట్ ఫోన్లు దొరకడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. అంతలోనే అక్కడికి చేరుకున్న పోలీస్‌ల సహాయంతో కండక్టర్ జానీ పాషా ఆ ప్రయాణికురాలుకు నగదు, సొమ్మును అందజేశారు. కండక్టర్ జానీ పాషాను పోలీస్‌లు అభినందించారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,చెన్నారావుపేట,దుగ్గొండి, నెక్కొండ, నల్లబెల్లి, ఖానాపురం

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముగ్దుంపురం సర్పంచ్ చీకటి స్వరూప ఓదేలు అన్నారు. మంగళవారం ముగ్ధుంపురం గ్రామంలో ఉచిత కరెంటు బిల్లులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల స్కీమును అముపరుచుటలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజలందరికి ఆరోగ్య పథకం కింద పది లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించడం, ఎన్నికల హామీ ప్రకారం 500 రూపాయలకే ఉచిత గ్యాస్ ఇవ్వడం కూడా జరిగిందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షలు ఇల్లు మంజూరు కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఉచిత కరెంటు బిల్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందకుండా ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కరెంటు బిల్లు రసీదు, మీరు ఉపయోగిస్తున్న సెల్ నెంబర్, మీరు ప్రజాపాలనలో ఇచ్చినటువంటి దరఖాస్తు రసీదును మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకంగా కౌంటర్‌లో సమర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటి డైరెక్టర్ ఇస్లావత్ గోపి, మాజీ ఉపసర్పంచ్ చాందల తిరుపతినాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మకట్టయ్య, కుండె లింగస్వామి, గుడిపూడి రవీందర్‌రావు, బండారు సంబయ్య, అల్లి అశోక్, మామిడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ గుడి ప్రహారీ గోడ పనులను ప్రారంభించిన టిపిసిసి సభ్యులు

*నెక్కొండ, మార్చి 12, ప్రభాతవార్త*

నెక్కొండ పట్టణ కేంద్రంలో యాదవుల కులదైవం గంగమ్మ గుడి ప్రహారీ గోడ పనులను నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటి రంజిత్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.



నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి స్పెషల్ డెవలప్మెంట్‌లోని నిధులతో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యాదవ కుల పెద్ద బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, రామాలయ కమిటీ మెంబర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంటక సుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి, ఈదునూరి ప్రభాకర్, రాపాక వీరన్న, ఐలయ్య, కుమారస్వామి, ఐలయ్య, రాకేష్, మల్లయ్య, ప్రశాంత్ యాదవ్, వీరాస్వామి, వినోద్, విజేందర్, విజయేందర్, దిలీప్, వెంకటయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలి

*చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త*



ప్రజాస్వామ్యంలో ఉన్నటువంటి ఓటు హక్కు యొక్క ప్రధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని ఎంపీడీవో గోవిందరావు అన్నారు. మండల ప్రజా పరిషత్‌లో ఎలక్షన్‌పై అవగాహన సదస్సు నెహ్రూ యువ కేంద్రీయ ఆధ్వర్యంలో డిస్టిక్ యూత్ ఆఫీసర్ చింతాల అన్వేష్ ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండలంలోని మండల ప్రజా పరిషత్‌లో స్వేప్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటు హక్కు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నది. ఓట్లు వేసిన అభ్యర్థులను ఓటర్లు అని పిలుస్తారు. డబ్బుకు, మద్యానికి ఓటు అమ్ముకోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ కె.అరుణ, నెహ్రూ యువ కేంద్ర యూత్ కోఆర్డినేటర్ జాటోతు వినోద్ మరియు పంచయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త*



మండలంలోని బొజేరువు గ్రామంలో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త శతాధిక వృద్దుడు నూకల పెద్ద ఓదెలు మరణించగా విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ నాయక్ స్వగృహానికి చేరుకొని మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, క్లస్టర్ బాధ్యులు మాజీ ఎంపిటిసి బిళ్ళ ఇంద్రసేన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీసర్పంచ్ సిద్దేన రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, కుండే కుమారస్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాదరపు భిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ కుసుమసతీస్, పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంచ ప్రభాకర్ పాల్గొన్నారు.

# సమాజిక తనికి పారదర్శకతతో చేయాలి

*దుగ్గొండి, మార్చి 12, ప్రభాతవార్త*

సమాజిక తనికి పారదర్శకతతో చేయాలని ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ సమాజిక తనికి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల సమాజిక తనికి జాబ్ కార్డుల పరిశీలన చూశారు. గ్రామ ప్రత్యేక అధికారి పిఆర్‌ఏఈ హరిదాస్యం వెంకటేశ్వర్లు, ఏపిఓ శ్రీనివాస్, ఈసి రాజు, బిఆర్‌పి సుధీర్, టిఏ సమ్మయ్య, పంచయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మర్ద సాంబయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు

*నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త*



నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో మర్ద పెద్ద సాంబయ్య గౌడ్ ప్రమాదశాత్తు ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి మరణించారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సాంబయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కీ.శే.సాంబయ్య గౌడ్ ఏకైక కుమారుడు సతీష్ గౌడ్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జనగాం మల్లికార్జున్ గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, మంచిక రాజు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, మర్ద గణేష్ గౌడ్, మంచిక దేవేందర్ గౌడ్, మర్ద రవి గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప సమ్మేళనం కార్యక్రమానికి తరలిన బిజెపి నాయకులు

*నర్సంపేట,మార్చి 12, ప్రభాతవార్త*



హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో జరిగే బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు అమిత్ షా విచ్చేయనున్న కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ అన్ని మండలాల భారతీయ జనతా పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు మరియు యువకులు భారీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ రామచంద్ర రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, నెక్కొండ మండల అధ్యక్షులు సొంటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు సంగెం శంకర్, నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్, పట్టణ కౌన్సిలర్స్ జుర్రు రాజు యాదవ్, లునావత్ కవిత వీరన్న, బోడ గోల్యా మరియు మండల ఇన్చార్జిలు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బారులు తీరిన గృహజ్యోతి లబ్దిదారులు

*ఖానాపురం, మార్చి 12, ప్రభాతవార్త*

ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకాన్ని ఇటీవల లాంఛనంగా ప్రారంభించారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులు అందరూ ఈ పథకానికి అర్హులు. కానీ 200 యూనిట్లలోపు బిల్లు వచ్చిన కూడా జీరో బిల్లు రానివారందరూ తిరిగి ఆప్లై చేసుకోవాలని అధికారులు సూచించగా గృహజ్యోతి లబ్దాదారులందరూ మంగళవారం ఆప్లై చేసుకోవడానికి పెద్ద ఎత్తున బారులు తీరారు.



# ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించిన ఐజేయు జిల్లా కమిటీ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి.



మంగళవారం హైదరాబాదులోని దేశోద్ధారక భవన్‌లో టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కమిటీ అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన చేపట్టిన ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో ముఖ్యఅథిదిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్‌రెడ్డిగారిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కమీటీ సభ్యులు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ హలీ గారిని సత్కరించారు. అనంతరం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కోంటున్న సమస్యల గురించి శ్రీనివాస్‌రెడ్డి వివరించి, జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, జర్నలిస్టు హెల్త్ కార్డులు వెంటనే అమలయ్యే విధంగా చూడాలని జర్నలిస్టుల పైన దాడులు జరగకుండా ఉండేందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరారు. ఇళ్ల స్థలాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జర్నలిస్ట్‌కు ఉపయోగపడే హెల్త్ కార్డులను తీసుకొస్తామని సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డి గారికి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కార్యదర్శి సామంతుల శ్యామ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామల శ్రీనివాస్ టెమ్జ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల సాంబయ్య, మల్లేషం ఇతరులు హాజరయ్యారు.

## కృషి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి

-లయన్స్ క్లబ్ పెద్దపల్లి, ప్రశాంతి ఫిల్లింగ్ స్టేషన్ తాడిచర్ల ఆధ్వర్యంలో

-విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్సిల్స్, పెన్నులు అందచేత.

మల్హర్‌రావు, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి, ప్రశాంతి ఫిల్లింగ్ స్టేషన్ తాడిచర్ల తాడిచర్ల ఆధ్వర్యంలో 12,000 రూపాయల విలువ గల ఎగ్జామ్ పాడ్ స్, పెన్ స్, స్కేల్స్‌ని పదవ తరగతి చదువుతున్న 228 మంది విద్యార్థులకు మంగళవారం అందజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మల్కభాస్కర్ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు, సెక్రటరీ లయన్ వేల్పుల రమేష్, ఉపాధ్యక్షులు లయన్ మీసాల సత్యనారాయణ, లయన్ మల్కరాంకిషన్ రావు, పాఠశాల ఉపాధ్యయులు చేతుల మీదుగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకి అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు మట్లాడుతూ ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి ప్రశాంతి ఫిల్లింగ్ స్టేషన్ యజమాని లయన్ వెల్పుల రమేష్ చదివిన పాఠశాల ఋణం తీర్చుకోవడానికి విద్యార్థులందరికి ఎగ్జామ్ పాడ్స్, పెన్స్, స్కేల్స్ అందించడం అభినందించదగ్గ విజయమని అన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకి విద్యా బుద్దులు నేర్పిన గురువు భాస్కర్‌రావు గారి సమక్షంలో పంపిణీ చేయడం సంతోషకర విషయమని అన్నారు. లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన విద్యార్థుల అవసరాలు తీర్చడం కొరకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం జులై 2023 నుండి కేవలం పాఠశాల కొరకే 3,50,000 ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లయన్స్ క్లబ్స్ ఎక్కడ అవసరం ఉంటే అక్కడ సేవా చేస్తారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్కభాస్కర్‌రావు దాత లయన్ వేల్పుల రమేష్, లయన్ స క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు లయన్ మీసాల సత్యనారాయణ, లయన్ మల్క రాంకిషన్ రావు, ఉపాధ్యయులు విద్యార్థులు పాల్గోన్నారు.

## విజయసంకల్ప మహాసమ్మేళనానికి తరలిన బీజేపీ శ్రేణులు

పాలకుర్తి, మార్చి12 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రం నుంచి భారత హోంమంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా పాల్గొంటున్న బూత్ అధ్యక్షులు ఆపై స్థాయి కార్యకర్తల విజయసంకల్ప మహాసమ్మేళనంకు తరలివెళ్లుతున్న బీజేపీ పాలకుర్తి మండలశ్రేణులు తరలివెళ్లారు. పాలకుర్తి మండల అధ్యక్షులు దుంపల సంపత్, కిసాన్ మోర్చ నియోజకవర్గ కన్వీనర్ మంచినీళ్ల ఉపేందర్‌రెడినడ, మండల ఉపాధ్యక్షుడు మామిళ్ల వెంకన్న, బోనగిరి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, మండల కార్యదర్శి ఘనగనరాజు, బీజేవైఎం నాయకుడు గోనె అమరేందర్, ఎస్సీ మోర్చ అనిల్ కిషన్ మోర్చ మండల అధ్యక్షుడు పెంతల మహేందర్, నాయకులు శ్యామల యాకయ్య, పాలకుర్తి మండల నాయకులు బూత్ అధ్యక్షులు తరలివెళ్లారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

తరిగొప్పుల, మార్చి12 ప్రభాతవార్త :



జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ, గృహలక్ష్మీ, రూ.500లకు గ్యాస్‌సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు 5లక్షల ఇన్సూరెనన్స పథకాన్ని విజయవంతంగా ప్రవేశపెట్టినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధనయోడు వగలబోయిన యాదగిరి, జనగామ డీసీసీ కార్యదర్శి గంగం నరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే వందరోజులలో అమలు చేస్తానన్న ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలుచేస్తుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల ప్రభుత్వమని, ప్రస్తుతం ఉన్నది ప్రజాపాలన ప్రభుత్వం అని, ఇచ్చిన అన్ని వాగ్ధానాలను కాంగ్రెస్‌పార్టీ తప్పకుండా అమలుపరుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, బృంగి శివకుమార్, దామెర లూకా, థామస్, గోరంతల వీరన్న, కత్తులసాయిరెడ్డి, పలుచని రమేష్, రాజు, యాకూబ్‌పాషా, అరుణ్‌రెడ్డి, సుంకరి యాదగిరి, దాసు, నిత్యానందం, గాలయ్య, మహేందర్, కనకయ్య, తలకొక్కుల రవీందర్, సబావట్ శ్రీను, శ్రావణ్‌రెడ్డి, నామ్ శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

- ఎంపీపీ మేకల వరలక్ష్మీ

రఘునాథపల్లి, మార్చి12 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల అమలులో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్ అన్నారు. హైదరాబాద్‌లోని పెరేడ్‌గ్రౌండ్‌లో డ్వాక్రా గ్రూప్ లీడర్లతో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి సభకు మండలం నుంచి వంద మంది గ్రూపు సభ్యులతో కలిసి ఎంపీపీ బస్సులో బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కీలకపాత్ర వహించే మహిళలు ఇంటిపనులే కాకుండా టెక్నాలజీ అభివృద్ధి చెందిన పోటీ ప్రపంచంతో నేటి మహిళలు పోటీపడుతున్నారని,అన్నిరంగాల్లో తమ నైపుణ్యతను ప్రదర్శిస్తున్నారని అన్నారు. సీఎం మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకు డ్వాక్రా గ్రూప్ మహిళలకు కోటిరూపాయల వడ్డీలేని రుణం ఇవ్వడంతోపాటు ఐదులక్షల బీమా సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి మహిళలు అందరి తరపున ప్రత్యక కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం సారయ్య, డీసీఓ రాజేందర్‌రెడ్డి, మహిళాసంఘాల అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి యశోద, రేణుక, సీసీలు రీనావతి, సంపత్, ఎల్లస్వామి, భాగ్యలక్షినమ, మహిళా సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

## పల్లె ప్రగతి పనులు పరిశీలించిన ఎంపిడివో

గణపురం, మార్చి 12, ప్రభాతవార్త



మండలంలోని బుద్ధారం గ్రామా పంచాయితీ పరిధిలోని పల్లె ప్రగతి పనులను మంగళవారం ఎంపిడివో ఎల్. భాస్కర్ పరిశీలించారు. నర్సరీని సందర్శించిన మొక్కల ఎదుగుదలను పరిశీలించారు. అనంతరం బృహత్ పల్లె ప్రకృతివనం సందర్శించారు. అక్కడ రాళ్ళల్లో పెరిగిన చెట్లను చూసి అభినందించారు. ఇలానే ప్రకృతి వనాన్ని నిర్వహించాలని చేయాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయితీకి వచ్చి పల్లె ప్రగతి వర్క్స్ సంబంధించిన రికార్డ్స్, గ్రామా పంచాయితీ రికార్డులను పరిశీలించారు. వారి వెంట పంచాయితీ కార్యదర్శి మొక్కెర హేమంత్, టైపిస్ట్ రమాకాంత్ రెడ్డి, గ్రామా పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా ఇన్‌ఛార్జిగా ప్రదీప్

భూపాలపల్లి రూరల్, మార్చి 12 ప్రభాతవార్త:



కాంగ్రెస్‌పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జిగా జోడు ప్రదీప్ నియామకంఅయ్యారు. ఈ మేరకు మంగళవారం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా రాష్ట్ర కోర్డినేటర్ పెట్టెం నవీన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జోడు ప్రదీప్‌కు పలువురు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మల్హార్‌రావు, ప్రభాతవార్త



తెలంగాణ తొలి మలిదశ తెలంగాణ ఉద్యమ కారులను వెంటనే ఆదేకోవాలని తెలంగాణ ఉద్యమకారులను వెంటనే ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బోయిని రాజయ్య యాదవ్, మల్హార్‌రావు మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞన కేంద్రంలో టియూఎఫ్ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తలపెట్టిన సమావేశానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్తు సిద్దిపేట అమరవీరుల స్థూపం వద్ద అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులను కాంగ్రెస్ పార్టీ గూర్తించి మానిఫేస్టోలో ఉద్యమకారుల ఆంశాన్ని పొందుపర్చినందుకు కాంగ్రెస్ అధినేత శ్రీమతి సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, క్యాబినేట్ మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. కేసులు బైండోవర్స్ అయిన వారినే కాకుండా ఉద్యమంలో పాల్గోన్న ప్రతి ఒక్కరిని ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి గుర్తించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలని జార్ఖండ్ రాష్ట్ర తరహాలో పెన్షన్, బస్సు, ట్రైన్ హెల్త్‌కార్డులు జారి చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు బూడిద సతీష్, సభావట్ నాగరాజు, బడితెగల వెంకటస్వామి, కోంఢ్ర సారయ్య, దేవి భూమయ్య, షేక్ చాంద్ పాషా, ఆకుల సది, కోట నవీన్, యూదండ్ల గట్టయ్య, బందారి శంకరయ్య, ఊట్నూరి రమేష్, గడ్డం సమ్మక్క బండారి యశోద, మేకల కళావతి అక్కల రాజేశ్వరి అబ్బునేని సరిత తదితరులు పాల్గోన్నారు.

# మతోన్మాద విధానాన్ని అవలంభిస్తున్న బిజెపిని నమ్మొద్దు



*గార్ల, మార్చి12 ప్రభాతవార్త:* ఎన్నికల సమయంలో లబ్దిపొందాలనే భారతీయ జనతాపార్టీ మతోన్మాద విధానాన్ని అవలంభిస్తుందని ప్రజలు నమ్మవద్దని సిపిఎం కేంద్రకమిటి సభ్యులు జి.నాగయ్య అన్నారు. మంగళవారం స్థానిక వర్తకసంఘ భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల వాతావరణంను దృష్టిలో పెట్టుకొనే మొన్నటికి మొన్న అయోద్యలో రాముడి విగ్రహ ప్రతిష్టను తీసుకరావడం జరిగిందని, ప్రస్తుతం సిఏఏను అమలు చేస్తున్నట్లు బిజెపి కేంద్రప్రభుత్వం ప్రకటించడం పట్ల సిఏఏను మతవిభజన చట్టంగా ఆయన అభివర్ణించారు. ప్రజలను నమ్మించడానికి ఎన్నికల లబ్దికోసమే ప్రయత్నం చేస్తుందని ప్రజలు నమ్మవద్దని, గత 10యేండ్ల పాలనలో దేశం అదోగతి పాలైందని, మరోసారి అధికారంలోకి వస్తే దేశాన్ని అమ్ముకుంటారని ఆయన ద్వజమెత్తారు. బిఆర్ఎస్ నియంత పాలనతో విసిగిపోయి కాంగ్రెస్‌కు రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారన్నారు. ఎటువంటి షరతులు లేకుండా ఇళ్ళస్థలం లేనివారికి ఇంటిస్థలం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, రేషన్‌కార్డులు అందించాలని ఆయన రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాధుల శ్రీనివాస్ అద్యక్షతన జరిగిన ఈసమావేశంలో జిల్లా కమిటి సభ్యులు సూర్ణపు సోమయ్య, కందునూరి శ్రీనివాస్ గునిగుంటి రాజన్న, అలవాల వీరన్న, మండల రాజన్న, బొమ్మన అశోక్, కందునూరి కవిత, సీతారాం, మహేష్, యాకూబ్, రాజమౌళి, రాజన్న, మధు, మోహన్, కోటయ్య, భూక్య హరినాయక్, మల్లేశం, శ్రీను, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## టిఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించిన జిల్లా టిఎన్‌జివోస్ అధ్యక్షుడు



*మహబూబాబాద్,మార్చి12,ప్రభాతవార్త* రాష్ట్ర టిఎన్‌జివోస్ అధ్యక్షునిగా మారం జగదీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మంగళవారం జిల్లా టిఎన్‌జివోస్ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, జిల్లా కోశాధికారి మైస రోహిత్‌లు శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి వెంట జిల్లా సంఘం నేతలు తదితరులు ఉన్నారు.

## రెండోవిడత గొర్రెల పంపిణి వెంటనే చేపట్టాలి

*గార్ల, మార్చి12 ప్రభాతవార్త:*



రెండవ విడత గొర్రెల పంపిణి కోసం గొల్లకురుమలు డిడిలు కట్టి యేడాది గడుస్తుందని ప్రభుత్వం స్పందించి వెంటనే గొర్రెల పంపిణి చేపట్టి ఆదుకోవాలని గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధి గోపాలపురంలో గ్రామసొసైటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు బంగారం తాకట్టు పెట్టి వడ్డీలకు ఒక్కోక్కరు 43,750 రూపాయల చొప్పు రాష్ట్రంలో 80వేలమంది డీడిలు కట్టి సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారంకరమన్నారు. కట్టిన డీడీలు వాపస్ ఇవ్వాలని అర్జీలు పెట్టుకొని నెలలు గడుస్తున్నాయని, ఇటుతెచ్చిన అప్పులకు మిత్తీలు ఎరుగుతున్నాయని పెంపకదార్లు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేలు, మంత్రులు, పశుసంవర్ధక శాఖ, జిల్లాశాఖ, కలెక్టర్లు, అధికారులు స్పందించి పంపిణి చేయాలని వినతులు చేయడం జరిగిందని సూచించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ మెనిపెస్టోలో పొందుపరిచిన విధంగా 2లక్షల గొర్రెలను పంపిణి పథకాన్ని పెంచి గొల్లకురుమలందరికి గొర్రెల పంపిణి చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి స్పష్టమైన హామీ ఇచ్చి పంపిణిని వేగవంతం చేయాలని లేని యెడలా తిరుగబాటును ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సొసైటి అద్యక్షులు వడ్డెపూడి మల్లయ్య, జిల్లా ఉపాద్యక్షులు ఇమ్మడి గోవిందు, నాయకులు జడశ్రీను, చీర్లవెంకన్న, ఎర్రబోయిన ఉపేందర్, పొదిళ్ళ మల్లయ్య, వజ్జబోయిన లింగయ్య, కొమురయ్య, సవాజిశ్రీను, కట్టెబోయిన కొండల్, తదితరులున్నారు.

## ఉపాధిహామీ పనులు పటిష్టంగా నిర్వహించాలని వినతి

*గార్ల, మార్చి12 ప్రభాతవార్త:*

మండల పరిధి చిన్న,పెద్దకిష్టాపురం గ్రామాలలోని చెరువు, కుంటలో నిర్వహించే ఉపాధిపనులు పటిష్టంగా నిర్వహించాలని ముల్కనూరు గిరిజన మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎంపిడిఓను వినతి పత్రంతో కోరారు. మత్స్యకారుల ఉపాధికి నష్టం వాటిల్లకుండా చెరువులలో తీసిన మట్టిని బయటకు తోలకాలు చేయాలని మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈసందర్బంగా వారుమాట్లాడుతు మత్స్యసంఘం చెరువు చేపలపెంపకం గావిస్తు 103మంది లబ్దిపొందుతున్నారని, గ్రామాలలోని 12చెరువులలో ఉపాధి కూలీలతో మట్టితవ్వకాలు జరిపి మట్టిని చెరువులోనే ఉంచుతున్నారన్నారు. దీనివలన చెరువోల నీటినిలువలు తగ్గిపోయి చేపల ఎదుగుదల తగ్గిపోవడమే కాక చేపపిల్లలు చనిపోయి నష్టంవాటిల్లుతుందన్నారు. చేపపిల్లలు తగ్గడంతో ఉపాధి కోల్పతున్నామని, చెరువులో తీసిని మట్టిని బయటకు తోలకాలు జరిపించే విధంగా చర్యలు తీసుకొని మత్స్యకారులను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు వారు పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో సంఘం అద్యక్షులు దబ్బారాములు, కార్యదర్శి పాకవెంకన్న, తదితరులున్నారు.

## అంగన్వాడిల్లో సీసీకెమెరాల ఏర్పాటు ఆలోచనను విరమించుకోవాలి

*మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,మార్చి12,ప్రభాతవార్త*




అంగన్వాడిలను అవినీతి పరులుగా చిత్రికరించేలా అంగన్వాడి కేంద్రాల్లో సిసి కెమెరాలు పెట్టే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్వాడిలతో కలసి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి డిడబ్ల్యూవో వరలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహబిందుతో కలసి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు సిసి కెమెరాలు కాకుండా ట్యాబ్‌లు అందజేయాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లతో సమానంగా అంగన్వాడి కేంద్రాలను చూడాలని మే నెలంతా టీచర్లకు, హెల్పర్స్‌కి సెలవులు ప్రకటించాలన్నారు. పాత పద్ధతిలో ప్రమోషన్స్ కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో అంగన్వాడి కేంద్రాలకు ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సరోజ, స్వరూప, తిరుపతమ్మ, మంగమ్మ, రఫియా, సంధ్యారాణి, శైలజ, జ్యోతి, హెల్పర్ యూనియన్ నాయకురాలు మౌనిక, సిఐటియు నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, పొతుగంటి మల్లయ్య, దుర్గారావు, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలలు కనండి వాటిని సార్థకం చేసుకోండి

*గార్ల, మార్చి12 ప్రభాతవార్త:*



జీవితంలో చక్కటి భవిష్యత్‌కై కలలు కనండి వాటిని సార్థకం చేసుకోవడానికి కృషి చేయాలని ఎస్సై ఎన్.జీనత్ కుమార్ విద్యా ర్థులకు సూచించారు. మండల పరిధి గోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాద్యాయులు మోకాళ్ళ రాంచంద్రు అద్యక్షతన నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. చిద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యంను ఎంచుకొని వాటి సాధన దిశగా ఉన్నతవిద్యను పూర్తిచేసి బంగారు బాటలు వేసుకోవాలన్నారు. భయం, ఆందోళనలను విడిచి సమయాన్ని సద్వినియోగం చేసుకొని చదివి మంచిగా పరీక్షలు రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ ప్రముఖులు ఇమ్మడి గోవిందు విద్యార్థులకు పరీక్షప్యాడులు, పెన్నులు, జామెట్రీబాక్సులను ఎస్సై చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయసంఘం నాయకులు మాళోత్‌శివ, వీరు, బోజ్య, భాస్కర్, యూటిఎఫ్ జిల్లా బాద్యులు భద్రు, టిపిటిఎఫ మండల బాద్యులు బాలాజీ, ఉపాద్యాయులుశివ, రాజేశ్వరీ, మధు, వీరభద్రం, వీరన్న, వీరస్వామి, బుచ్చా, విద్యార్థులు, తదితరులున్నారు.

## ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

*కురవి,మార్చి12,ప్రభాతవార్త*



పదోవ తరగతి విద్యార్థులను హాల్‌టికెట్‌ల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఫీజుల పేరుతో హాల్‌టికెట్‌లు ఇవ్వకుండా విద్యార్థులను కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎస్సి,ఎస్టి వెనుకబడిన విద్యార్థులకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25శాతం ఉచిత విద్య అందించని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలన్నారు. అదేవిధంగా పదోవ తరగతి పరీక్షల కంటే ముందే కళాశాలలో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న వారి కళాశాలల గుర్తింపు రద్దు చేయాలన్నారు. నాయకులు లక్ష్మణ్, రమేష్, శ్రీధర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

*మహబూబాబాద్‌నెహ్రూసెంటర్, మార్చి12,ప్రభాతవార్త*

భారత రాజ్యాంగంపై కర్ణాటక రాష్ట్రానికి చెందిన బిజెపి పార్టీ ఎంపి, కేంద్ర మాజీ మంత్రి అనంత కుమార్ హెగ్డె మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎం.ఆర్.పి.ఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్ర ఎల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని హిందువులకు అనుకూలంగా మార్చుతానని అనడం విడ్డురంగా ఉందన్నారు. అదేవిధంగా గతంలో రాజ్యాంగంలోని లౌకిక పధాన్ని తొలగిస్తానని అన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాధ, సుధా, సంధ్య, జయ, పద్మ, రమణ, జ్యోతి, సరోజన, అరుణ, దేవి, ఉపేందర్, సతీష్, భాను, లచ్చయ్య, వీరన్న పాల్గొన్నారు.



# విజయ సంకల్ప సభకు తరలి వెళ్ళిన బిజెపి శ్రేణులు

తొర్రూరు,మార్చి 12,ప్రభాతవార్త

బిజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మంగళవారం ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆపై స్థాయి కార్యకర్తల విజయసంకల్ప మహా సమ్మేళనం కు తొర్రూరు మండలం నుంచి పెద్ద ఎత్తున బిజేపీ శ్రేణులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా బిజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ స్థానిక అన్నారం రోడ్డు వద్ద జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ అధ్యక్షులు క్షేత్ర స్థాయిలో కీలక పాత్ర పోషించి పార్టీ గెలుపునకు కృషి చేసే విధంగా పోలింగ్ బూత్ స్థాయిలో ప్రజలతో మమేకమై,కేంద్రంలో ప్రధాని నరేం ద్ర మోడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అవగాహన కల్పించి ప్రజలను బిజేపీ వైపు ఆకర్షితులయ్యే విధంగా కృషి చేసేందుకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వస్తున్నట్లు తెలిపారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజేపి తొర్రూరు శాఖ అధ యక్షుడు పల్లె కుమార్,రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు



సురేష్,రాష్ట్ర,జిల్లా,మండలం అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జీలు,భాదు లు,బూత్ కమిటీ అధ్యక్షులు అలిసేరి రవిబాబు,మంగళపల్లి యాకయ్య,పైండ్ల రాజేష్,గడల శేఖర్,గట్ల భరత్,కాగు నవీన్,గంధం రాజు,వినయ్ శర్మ,నూకల నవీన్,పప్పుశెట్టి సంతోష్, శ్రీనాథ్,స ందీప్,శ్రీనివాస్,కొండ యాకన్న,గుండా సురేష్,గట్టు రాంబాబు,భషిర్ హరీష్, నాగేష్,ఎ ాయి,రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

## విజయసంకల్ప సభకు బిజేపి శ్రేణులు

ఇనుగుర్తి, మార్చి 12, ప్రభాతవార్త



బిజేపి పార్టీ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన సభకు కేంద్రహోం శాఖామాత్యులు అమిత్‌షా,రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిలు వస్తున్న నేపద్యంలో మండలం నుండి పలువురు బిజేపి శ్రేణులు తరలివెళ్ళారు.కాగ సభకు తరలివెళ్ళిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు దేవరాజ్,భైరు రవి,ముకుందా రెడ్డి,మడుగుల దేవేందర్‌రెడ్డి,బోసెట్టి రాజు,గోనె శ్రీను,కాసాని ప్రభాకర్‌రెడ్డి,గాయపు సురేందర్‌రెడ్డి,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు ఎస్సై కౌన్సిలింగ్

పెద్దవంగర,మార్చి 12, ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల దృష్ట్య మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బి.మహేష్ మంగళవారం స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా మంచి సత్ప్రవర్తనతో ఉండాలని అన్నారు. అవాంచనీయ సంఘటనలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై కుమారస్వామి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బీజేపీ సంకల్పసభకు తరలిన పార్టీ శ్రేణులు

చిల్పూర్, మార్చి12 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలకేంద్రం నుంచి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గంటి ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే భారీ సంకల్పసభకు మండలకేంద్రంనుంచి బీజేపీ శ్రేణులు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల సంపత్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల నాయకులు రజనీకార్, చిల్పూర్ శక్తికేంద్ర ఇన్‌చార్జి వెలిశాల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు సాదం భీమన్న యాదవ్, దోరం శ్రీనివాస్, ఊరేటి రాజు, సాదం రామరాజు, వేణు, నామాల రాహుల్, బీజేవైఎం నాయకులు తోట రంజిత్, వివిధ గ్రామ ఇన్‌చార్జిలు, అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలపై వేదింపులను అరికట్టాలి

చిన్నగూడూరు,మార్చి 12,ప్రభాతవార్త



మహిళలు,బాలికలుపై వేదింపులు రోజురోజుకు పెరిగిపోతు న్నాయని,అ రికట్టడానికి సమాజంలోని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వాలని చిన్నగూడూరు ఎస్సై ఝాన్సీ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన బేటి బచావో బేటి పడావో అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలికలు ఇటి నుండి బయటకు వచ్చినప్పటి నుండి తిరిగి ఇంటికి వెళ్లే వరకు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమయాల్లోనైనా ధైర్యంగా ఉండాలన్నారు. అపద సమయాల్లో 100కు డయల్ చేయాలన్నారు. డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తి పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం స్పెషలిస్ట్ మాస అరుణ, పాఠశాల ప్రధానోపాద్యాయుడు రవికుమార్, ఉపాద్యాయులు, విద్యార్థులు, జిల్లా సాధికారిత కేంద్రం సిబ్బంది సంద్యారాణి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అడవి రంగాపురం పాఠశాల్లో స్వయంపరిపాలన దినోత్సవం

దుగ్గొండి, మార్చి 12,ప్రభాతవార్త

మండలంలోని అడవి రంగాపురం పాఠశాల్లో మంగళవారం స్వయంపరిపాలన దినోత్స వం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు తరగతి గదిలోకి వెళ్లి పాఠాలను బోధించారు.డిఈఓగా బుర్రి రాహుల్, ఎంఈఓగా వరిశెట్టి శశాంత్. హెచ్‌ఎంగా సింగతి వైష్ణవి, ఉపాధ్యాయులుగా అరుణ్, లక్ష్మిప్రసన్న, తరుణ్, శిరీష, రాహుల్, సిద్దు, నాగచైతన్య వ్యవహరించారు.ఈ సందర్భంగా హెచ్‌ఎం కనకయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా విలువైనది అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మన్నెం బాబు, రాజిరెడ్డి, రమేష్, విజయబాబు, ఉమా, ఇందిరాదేవి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా అయ్యోలా సహకరించాలి

దుగ్గొండి, మార్చి 12, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అందరు సహకరించాలని రూరల్ సిఐ రాజగోపాల్ అన్నారు.మండలంలోని దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం తొగరాయి చాపలబండ వెంకటాపురం గ్రామాల్లో రాబోయే ఎన్నికలపై సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు.ఎలాంటి అల్లర్లు జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.పలు అంశాలపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పరమేష్, పోలీసులు శ్రీనివాస్, షాబీర్, వీరస్వామి పాల్గొన్నారు.




**నెల్లికుదురు, నర్సింహులపేట, దంతాలపల్లి, పెద్దవంగర,చిన్నగూడూరు,**

## సమస్యను పరిష్కరించడానికే సహాయక కేంద్రం

### ఎంపిడిఓ బాలరాజ్

నెల్లికుదురు, మార్చి 12, ప్రభాతవార్త



ప్రజాపాలన ధరఖాస్తులో ప్రజలకు తలెత్తిన సమస్యను పరిష్కరించడానికే ప్రత్యేక సహాయక కేంద్రం (హెల్ప్ డెస్కు)ను ఏర్పాటు చేసినట్లు స్దానిక ఎంపిడిఓ దుడ్డునూరు బాలరాజ్ తెలిపారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ....ప్రజాపాలన సమయంలో ప్రజలు నమోదు చేసుకున్న ధరఖాస్తుల సమస్యలల్లో ప్రస్తుతం గృహజ్యోతి పథకంలో అర్హత ఉండి 0 కరెంట్ బిల్లురాని వారు,వంటగ్యాస్‌కు సంబందించి సమస్యలు వచ్చిన వారు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కులో సంబందిత ధృవీకరణ పత్రాలు తీసుకొచ్చి నమోదు చేసుకుని సమస్యను నివృత్తి చేసుకోగలరని సూచించారు.ఈ హెల్పుడెస్కు యదావిధిగా ప్రతిరోజు పనిచేస్తుందని ప్రజలకు అందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

## బ్రాహ్మణకొత్తపల్లిలో సిసిరోడ్డు పనులు ప్రారంభం

నెల్లికుదురు, మార్చి 12, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో రూ.5లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించినట్లు బ్రాహ్మణకొత్తపల్లి ప్రత్యేక అధికారి,స్థానిక తహశీల్దార్ కొడిచింతల రాజు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....గ్రామంలోని యాదవ కాలనీలో బొమ్మెరబోయిన శ్రీకాంత్ ఇంటినుండి బొమ్మెరబోయిన సురేష్ ఇంటివరకు సిసిరోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,పెరుమాండ్ల మల్లేషం,మల్లారెడ్డి, ప్రభాకర్,పెం ుమాండ్ల శ్రీధర్,శ్రీనివాస ్,సుధాకర్,యుగేం దర్,వెంకట య్య, లింగమూర్తి,గోపాల్,వెంకన్న,యాకన్న,రమేష్,రాము,శివ,హరీష్,వెంకటయ్య ,రాములు,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పనులను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు,మార్చి 12,ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజలు జాతీయ ఉపాధి హామి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డీవో సిలార్ సాహెబ్ అన్నారు.మంగళవారం మండలంల ోని అమ్మాపురం గ్రామంలో జర ుగుతున్న ఉపాధి హామి పనులను ఆయన పరిశీలి ంచార ు.అన ంతరం ఎంపీడివో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి రోజు కూలీలకు రూ.272 వచ్చే విధంగా పనులు చేయాలని పనికి వచ్చేటప్పుడు పనిముట్లు తెచ్చుకొని నిర్ధేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలని తెలిపారు.పనిప్రదేశంలో కూలీల వివరాలను ఆయన పరిశీలించారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు.లక్ష్యానికి అనుగుణంగా మొక్కల పెరుగుదల చేపట్టాలని వేసవిలో ఉదయం,సాయంత్రం రెండు పూటల మొక్కలకు నీళ్ళు పోయాలని సూచించారు.

## కాంగ్రెస్‌లోకి జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు?

### పలువురు మాజీ సర్పంచ్‌లు

*గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త*

గూడూరు జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం కాం గ్రెస్ గూటికి చేరేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత బిఆర్ఎస్‌కు దూరంగా ఉంటున్న కాసిం తాజాగా తన అనుచరగణంలో కలిసి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. ఆయనతో పాటు బొద్దుగొండ మాజీ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు, మరి కొంతమంది మాజీ సర్పంచ్‌లు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైనట్లు సమాచారం. గతంలో కాంగ్రెస్‌పార్టీ నుండే బిఆర్ఎస్‌లోకి చేరిన వీరు మళ్లీ స్వంత గూటికి చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తున్నది. గత అసెంబ్లీ ఎన్నికల ముందే పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి కాం గ్రెస్‌పార్టీలో చేరిన తరుణంలోనే కాసిం, లక్ష్మణ్‌రావులు కూడా బిఆర్ఎస్‌ను వీడే ప్రయత్నం చేసారు. అప్పట్లో ఆ పార్టీ నేతల ఒత్తిడి మేరకు ఆ నిర్ణయాన్ని విరమించుకున్న వీరు ఎన్నికల సమయంలో బిఆర్ఎస్‌లోనే కొనసాగారు. కాగా రాష్ట్రంలో బిఆర్ఎస్ ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలు పలువురు కాంగ్రెస్ బాట పట్టిన క్రమంలో వీరు కూడా పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరిగింది. ఇటీవల కొద్ది రోజులుగా ఈ మాట మరింత బలపడింది. వీరితో పాటు మండలంలో పెద్ద సంఖ్యలోనే బిఆర్ఎస్‌ను వీడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుసుకున్న ఆ పార్టీ మండల నాయకత్వం ఎవరు కూడా పార్టీని వీడి పోవద్దని మీడియా ద్వారా విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉండగా కాసిం, లక్ష్మణ్‌రావు తదితరులు కాంగ్రెస్‌ల చేరేందుకు ఆ పార్టీ నేతల అప్పాయింట్‌మెంట్ కోసం వేచి చూస్తున్నట్లు సమాచారం. కాగా ఈ విషయాన్ని మంగళవారం 'ప్రభాతవార్త'తో మాట్లాడిన ముక్కా లక్ష్మణ్‌రావు ధృవీకరించారు. సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా బిఆర్ఎస్ మండల నాయకత్వం తమ చివరి అస్త్రంగా వీరిపై సస్పెన్షన్ వేటు ప్రయోగించింది..




## శిథిలావస్థలో శివకోటేశ్వరాలయం

### చెల్లా చెదురుగా సుందర శిల్పాలు

### అభివృద్ధికోసం ఎదురుచూపులు

*కేసముద్రం, మార్చి 12, ప్రభాతవార్త*

కాకతీయుల కాలం నాటి అపురూప ఆలయం నిరాదరణకు గురవుతోంది. ఆనాటి శిల్పకళా నైపుణ్యంతో, అప్పటి సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన అరుదైన ఆలయం ఆదరించేవారు లేక శిథిలావస్థలో మగ్గిపోతోంది. అటు ప్రభుత ్వం, ఇటు ప్రజా ప్రతినిధులు ఈ ఆలయ అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంతో ఆలయ శిల్పసంపద కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితి ఏర్పడింది. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఉన్న ఈ ఆలయం శివకోటేశ్వరాలయంగా భక్తులకు దర్శనమిస్తుంది. కాకతీయుల కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో నిర్మించినట్లుగానే కాట్రపల్లి ప్రాంతంలో కూడా అద్భుత శిల్పసంపదతో ఆలయాన్ని నిర్మించారు. కాగా కాలక్రమేణా ఆదరణ కరవై ఆలయం శిథిల దశకు చేరింది. గుడిని ఎవరు సందర్శించినా అభివృద్ధి కృషి చేస్తామని ఇస్తున్న హామీలు హామీలుగా మిగిలిపోతున్నాయి. నాలుగేళ్ల క్రితం ఆలయ అభివృద్ధి కొరకు దేవాదాయశాఖ ద్వారా ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు ఇప్పటి వరకు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఎలాంటి అభివృద్ధి నిధులకు ఈ ఆలయం నోచుకోకుండా పోయింది. గ్రామంలోని చెరువుకు అనుబంధంగా నిర్మించిన



ఈ ఆలయం కాకతీయుల భవిశ్యత్ దృష్టికి తార్కాణంగా నిలుస్తుందని పలువురు చెప్పుకుంటున్నారు. జీవ కళ ఉట్టిపడే విధంగా ఉన్న అధ్భుత శిల్పాలు ఈ ఆలయాన్ని సందర్శించిన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. గర్భ గుడిలో పెద్ద శివలింగం, గుడికి ఇరువైపులా చెక్కిన అందమైన శిల్పాలు, ఆలయం మధ్యన పైకప్పు భాగంలో ఉన్న అందమైన రాతి శిల్పాల డిజైన్‌తో ఈ ఆలయం హనుమకొండలోని వేయి స్థంభాల గుడిని తలపిస్తుందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తుంటారు. ఆలయం అతి పూరతనమైంది కావడంతో స్థంభాలు ఒరిగిపోయి పైకప్పు అస్తవ్యస్తంగా మారిపోయింది. దీంతో వర్షాకాలం వస్తే వర్షపు నీరంతా గుడిలోకి చేరుతుంది. ఆ సమయంలో పూజారులు పూజలకు వెళ్లాలన్నా, దర్శనానికి భక్తులు వెళ్లాలన్నా భయాందోళనలకు గురవుతుంటారు. గతంలో దస్రునాయక్ సర్పంచ్‌గా ఉన్న రోజుల్లో ఆలయ నిర్వహణ పట్ల కొంత దృష్టి సారించి కొన్ని మరమ్మతుల పనులు చేపట్టారు.

ప్రతిపాదనలు బుట్టదాఖలు....

## ప్రతీ డ్రైవర్ చట్టప్రకారం లైసెన్స్‌కలిగి నిబంధనలు పాటించాలి

### -ఏసీపీ దామోదర్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*

ప్రతీ ఒక్క డ్రైవర్ వాహనాల చట్టం ప్రకారం లైసెన్స్ కలిగి ఉండి నిబంధనలు పాటించాలని జనగామ ఏసీపీ దామోదర్‌రెడ్డి తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్‌లో జనగామ జిల్లా ఆటోడ్రైవర్స్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జేరిపోతుల కుమార్ ఆధ్వర్యంలో జనగామ పట్టణం, మండలంతోపాటు బచ్చన్నపేట, తరిగొప్పుల, నర్మెట, రఘునాథపల్లి మండలాలకు చెందిన ఆటోడ్రైవర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశానికి డీసీపీ పి.సీతారాం, ఏసీపీ దామోదర్‌రెడ్డి, ఆర్‌టీవో శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వర్లు హాజరు కాగా, సమావేశంలో ఏసీపీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాకేంద్రంలోని ఆటోడ్రైవర్లు ప్రయాణీకులు ఎక్కే ప్రదేశంలో వారి అడ్డాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా ప్రతీ ఒక్క డ్రైవర్‌కూడా వాహనాల చట్టం ప్రకారం లైసెన్స్ కలిగి ఉండి నిబంధనలు పాటించాలని కోరారు. పోలీసులకు సహకరిస్తు ప్రజలకు ఎలాంటి అవాంతరాలు రాకుండా ఆటోలు నడిపించాలని వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనగామ సీఐలు, ఎస్ఐలు, ఆయా మండలాల ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు సందర్శించిన పోలీసు అధికారులు

*గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త*



త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను మానుకోట డిఎస్పీ ఎన్ తిరుపతిరావు, గూడూరు సిఐ కోట బాబురావులు మంగళవారం సందర్శించారు. ఈమేరకు మండలంలోని పొనుగోడు, బొద్దుగొండ గ్రామాలను సందర్శించిన ఈ అధికారులు అక్కడి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పరిశీలించారు. ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు, భద్రత వంటి అంశాలపై పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

## రెడ్డికార్పోరేషన్ ఏర్పాటు చారిత్రాత్మకమైన నిర్ణయం

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*

రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చారిత్రాత్మకమైన నిర్ణయం అని జనగామ జేఏసీ ప్రెసిడెంట్ చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ కేబినెట్‌లో రెడ్డికార్పోరేషన్ ఏర్పాటు ప్రకటించడం హర్షణీయం అన్నారు. ఈసందర్భంగా జనగామ రెడ్డిసంఘం జేఏసీ ప్రెసిడెంట్ చాడవెంకట్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి మంత్రిమండలికి, అదేవిధంగా కార్పోరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన ప్రతీ ఒక్క రెడ్డి బంధువుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## 15న అంగడి లీజు గ్రామసభ

*గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త*

గూడూరు గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగడిని వచ్చే ఆర్థిక సంవత్సరానికి లీజుకు ఇచ్చుటకు గాను ఈనెల 15న గ్రామసభ ఏర్పాటు చేసినట్లు పంచాయతి కార్యదర్శి భీమానాయక్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లీజు గడువు ఈనెల 31తో ముగుస్తున్నందున ప్రత్యేకాధికారి శ్వేత ఆదేశాలు, పెసా కమిటీ తీర్మానాల మేరకు అంగడి లీజు కొరకు 15న గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో పెసా గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల గిరిజనులు పంచాయతి రూపొందించిన నిబంధనల ప్రకారం లీజులో పాల్గొనవచ్చని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు గ్రామపంచాయతి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## బిఆర్ఎస్ నుండి సస్పెన్షన్

*గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త*

మండలానికి చెందిన నాయకులు పలువురిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌లు ప్రకటించారు. జెడ్పీ కోఆప ్షన్ సభ్యుడిగా కొనసాగుతున్న ఎండి కాసిం, బొద్దుగొండ మాజీ సర్పంచ్ ముక్క లక్ష్మణ్‌రావు, కోబల్‌తండాకు చెందిన బోడ భాస్కర్, వెంగంపేటకు చెందిన శోభన్‌రెడ్డిలు కొన్ని రోజులుగా పార్టీకి నష్టం చేసే చర్యలకు పాల్పడుతున్నట్లు గుర్తించి జిల్లా పార్టీతో పాటు మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు వీరిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై బిఆర్ఎస్‌పార్టీకి వీరికి ఎలాంటి సంబంధం లేదని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణి

*గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుండి ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు మండలానికి చెందిన ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వాంకుడోతు గోపినాథ్ పరీక్షా ప్యాడ్ ్స పంపిణి చేసారు. ఈమేరకు మంగళవారం గూడూరులోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, తీగలవేణి, అయోధ్యాపురం, మచ్చర్ల పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఆయన విద్యార్థులకు ప్యాడ్స్ అందజేసారు. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు భిక్షపతి, సుజాత, రవికుమార్, మంగీలాల్, ఫరూక్‌లతో పాటు ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం సరైందికాదు

*కేసముద్రం, మార్చి 12, ప్రభాతవార్త*

మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ బిఆర్ఎస్‌ను వీడి వేరే పార్టీలో చేరుతున్నట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కేసముద్రంబిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్ ఖండించారు. వివిధ సామాజిక, ఎలాక్ట్రానిక్ మాధ్యమాల్లో జరుగుతన్న ప్రచారాన్ని పార్టీ శ్రేణులు ఎంతమాత్రం నమ్మవద్దన్నారు. ఆరునూరైనా ఎట్టి పరిస్థితుల్లో కూడా మాజీ ఎమ్మెల్యే పార్టీ మారే ఆలోచనలో లేరని చెప్పారు. స్వంత పార్టీలోని వారే కొంతమంది కావాలని శంకర్‌నాయక్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిని పార్టీ ప్రజాప్రతినిధలు, నాయకులమంతా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని తెలిపారు.

# ఓటుశాతం పెరిగేలా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

**-రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్**

*మహబూబాబాద్,మార్చి12,ప్రభాతవార్త*

రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటింగ్‌శాతం పెరిగేలా స్వీప్ కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్‌లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో అమలు చేయాలని అన్నారు. ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లో సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటింగ్ ప్రెస్‌లపై పూర్తిస్థాయి కంట్రోల్ ఉండాలని, ఎన్నికల ప్రచారాన్ని వ్యక్తం ప్రచురించే ప్రతి ఫ్లెక్సీ కర్తలు ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ ధరకాస్తులను ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల పట్ల ప్రకారం త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలన్నారు. నూతనంగా



మంజూరు చేసిన ఓటరుకార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలన్నారు. ఓటరుజాబితా సవరణలో భాగంగా మరణించిన, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన వారి ఓటు వివరాలను నిబంధనల ప్రకారం తొలగించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, డీఆర్‌డీఓ పురుషోత్తం, సిపిఓ సుబ్బారావు, డిప్యూటి సీఈవో నర్మద, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యత లేని హైవే రోడ్డు పనులు...!

**-డివైడర్ నిర్మిస్తుండగానే కూలిపోయిన పనులు**
**-ఇంకా రోడ్డు పనులు ఎంత అధ్వానంగా ఉన్నాయో**
**-సైడ్ కాలువ పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్**
**-పనులను ఏ మాత్రం పట్టించుకోని అధికారులు**
**-కోట్ల నిధులు కొల్లగొడుతున్న నాణ్యత లేని పనులు**

*మేడారం, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన తాడ్వాయిలోని చేస్తున్న హైవే రోడ్డు పనులు నాణ్యత లేకుండా చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యం కోసం, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కోట్లాది రూపాయలతో రోడ్డు పనులను చేపట్టారు. రెండు సంవత్సరాల కాలంగా ఈ పనులు చేస్తూనే ఉన్నారు. సంబంధిత శాఖ అధికారులు పనులను చూసిన దాఖలాలు లేవంటున్నారు. వారం రోజుల క్రితం రోడ్డు మధ్యలో నిర్మిస్తున్న డివైడర్ పనులు చేస్తుండగానే కూలిపోతున్నాయి. అంటే ఎంత నాణ్యతగా ఉన్నాయో ప్రయాణికులకు తెలుస్తుంది. ఇదిలా ఉండగా రెండు వైపులా నాలుగు లైన్‌లుగా చేసిన రోడ్డు వెడల్పు పనులు కూడా అదేవిధంగా ఉన్నాయి. తూ .. తూ .. మంత్రంగా చేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడు. పనుల సమయంలో కాంట్రాక్టర్ స్థానికంగా ఉండకుండా గుమస్తాలతో పనులు చేయిస్తున్నాడు. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురుగునీళ్ళు నిల్వకుండా చేస్తున్న సైడ్ కాల్వ



పనులు నిలిపివేశారు. ఇప్పటికే ఏడాది కాలం దాటిపోయింది. వర్షాకాలం వచ్చిందంటే మురుగునీళ్ళన్ని వర్షపు నీరంతా రోడ్డుకు అటు వైపు, ఇటు వైపు నిలిచిపోయి దుర్వాసన వస్తుంది. అంతేకాకుండా మండల కేంద్రంలోని తాడ్వాయిలో కిలోమీటర్ దూరం వరకు రోడ్డు వెడల్పు పనుల కోసం ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం రూ.7.5 కోట్లను మంజూరు చేసింది. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పనులను కాలయాపనలో పెట్టి ఇష్టారాజ్యంగా చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. రోడ్డు పనులు చేసే కాంట్రాక్టర్‌తో అధికారులు కుమ్మక్కయ్యారని అందువల్లనే రోడ్డు పనులను చూడడం లేదంటున్నారు.

## బీసీ ఓవర్సీస్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



మహాత్మా జ్యోతిబాపులే విదేశీ విద్యానిధి (బీసీ ఓవర్సీస్) పథకంకు దరఖాస్తులను అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 సంవత్సరానికి గాను మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యానిధి పథకం కింద జనగామ జిల్లాలోని బీసీ, ఈబీసీ విద్యార్థిని విద్యార్థులు ఈనెల 5వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. అభ్యర్థుల వయసు 35సంవత్సరాలు మించరాదని, కుటుంబ వార్షిక ఆదాయం 5లక్షల లోపు ఉండి, డిగ్రీలో 60శాతం మార్కులు సాధించిన వారు టోఫెల్/జీఆర్/ఐఇఎల్టీఎస్/జిమ్యాట్/ పీటీఈ లలో కనీస స్కోర్ ఉండాలన్నారు. కేవలం సీఎఫ్/1-20, వీసా ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకో వాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ ఈపాస్ వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఏప్రిల్ 5వ తేదీగా పేర్కొన్నారు.

## సొసైటీ చైర్మన్ పై ముగిసిన అవిశ్వాస సమావేశం

**-తీర్మానం ప్రకటనను వాయిదా వేసిన డిసిఓ**

*నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం సొసైటీ చైర్మన్ ముర్రాల మోహన్ రెడ్డి పై మంగళవారం అవిశ్వాస తీర్మానాన్ని చేపట్టారు. ఈ అవిశ్వాస తీర్మానానికి వరంగల్ డిసిఓ సంజీవరెడ్డి హాజరై పర్యవేక్షించారు. మొత్తం 14మంది డైరెక్టర్లకు 14మంది డైరెక్టర్లు హాజరు కావడంతో కోర్టు కేసు ఉన్నందున సీక్రెట్ ఓటింగ్ నిర్వహించిన అధికారులు ఫలితాన్ని వెల్లడించకుండానే ఈ నెల 21కి వాయిదా వేశారు. ఈ మధ్యకాలంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేపడుతున్నారని నెపంతో బిఆర్ఎస్ పార్టీ నుండి మోహన్ రెడ్డిని సస్పెండ్ చేశారు. చైర్మన్‌గా ఎవరిని కలుపుకోకుండా ఒంటెద్దు పోకడతో వెళ్తున్నాడని అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. అందులో భాగంగా మంగళవారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అవిశ్వాసం నెగ్గాలంటే కనీసం 9మంది మద్దతు అవసరం ఉంటుంది. అధికారులు ఈ నెల 21కి వాయిదా వేయడంతో ఎక్కడి వారు అక్కడికి వెళుతున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ మహిళా కార్యదర్శి బండారి మంజుల సొసైటీ చైర్మన్ పై చెప్పుతో దాడికి యత్నించగా అక్కడున్న వారు అడ్డుకోవడంతో గొడవ సద్దుమణిగింది.

# పాండవుల గుట్ట దేశంలోనే అద్భుతమైన ప్రాంతం

**ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*రేగొండ, మార్చి 12, ప్రభాతవార్త*

పాండవుల గుట్ట దేశంలోనే ఏకైక అద్భుతమైన ప్రాంతమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. అజాద్ అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేగొండ మండలం పాండవులగుట్ట వద్ద నిర్వహించిన జియో హెరిటేజ్ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్యఅతిథిగా హాజరైవాక్‌ను జెండ ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతు ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. మన వారసత్వ సంపదలను, ఇతర వనరులను కాపాడడానికి జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థ ఏర్పడింది అన్నారు. పురాతన వారసత్వ ప్రదేశాలు గుర్తిస్తున్న క్రమంలో దేశంలో 90 ప్రాంతాలను జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించిందని అందులో మన జిల్లాలోని పాండవుల గుట్టను గుర్తించడం సంతోషకరమని అన్నారు. హిమాలయాల కంటే ముందుగానే మన పాండవుల గుట్ట ఏర్పడినట్లు చరిత్ర ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ప్రాచీన పాండవుల గుట్టను చూడడానికి చాలామంది ఇతర ప్రాంతాల నుండి వస్తారని దాని ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. పాండవుల గుట్ట లాంటి ప్రాంతానికి గుర్తింపు లభించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాయని తెలిపారు. విద్యార్థులు ప్రాచీన వారసత్వ సంపద గురించి అవగాహన పెంపొందించుకుని, వాటిని కాపాడుకోవడం కోసం పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం జియోలాజికల్ సర్వే



ఆఫ్ ఇండియా డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ భూ విజ్ఞాన వారసత్వ సంపదను సంరక్షించడానికి అనేక చట్టాలను రూపొందించు కుంటున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా భావితరాలకు మన ప్రాచీన వారసత్వ సంపద గుర్తి తెలిపెందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యాక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా భావితరాలకు మన ప్రాచీన వారసత్వ సంపద గుర్తి తెలిపెందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యాక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా 90 అతి ప్రాచీన ప్రాంతాలను గుర్తించిందని అందులో తెలంగాణ రాష్ట్రంలోని పాండవుల గుట్ట ఒకటని అన్నారు. విద్యార్థులు పాండవుల గుట్ట గురించి తెలుసుకోవల్సి న అవసరం ఉందని, రాబోవు రోజులలో సైంటిస్టులు గా ఎదిగి మన జిల్లాకు, రాష్ట్రానికి, తద్వారా దేశానికి సేవలు అందించాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే పాండవుల గుట్ట గొప్ప ప్రాముఖ్యత కలిగిన



ప్రాంతమని 168.5 కోట్ల సంవత్సరాల క్రితం ఇసుక రేణువుల ద్వారా గుట్ట ఏర్పాడిందని తెలిపారు. పాండవుల గుట్ట దేశంలోనే ఏకైక అద్భుతమైన ప్రాంతం అని 150 మీట ర్ల ఎత్తుతో 3 నుండి 7 కిలోమీటర్ల పొడవు ఉత్తర, దక్షిణ ధృవాల వైపు ఏర్పడిందన్నారు. చరిత్ర ఆధారాల ప్రకారం పాండవుల గుట్టలో రాష్ట్రకూటులు, పాండవులు వచ్చి నివాసం ఉన్నట్లు చరిత్ర చెబుతుందని అన్నారు. ఇక్కడ ఉన్న రాక్ పెయింటింగ్ అద్భుతంగా అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. క్రీస్తు పూర్వం 10వేల సంవత్సరాల నుండి 5 వేల సంవత్సరాల వరకు ఉన్న ఆదిమానవుల కాలం నాటి ప్రాచీన కాలం నాటి ప్రాచీన చిత్రాలు రేపటి భావి తరాలకు చూపెట్టడం కోసం జియో హెరిటేజ్ అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టడం జరుగిందని తెలిపారు. ఇసుక రేణువుల ద్వారా ఏర్పడిన ప్రాంతం ఇది జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి ఈ ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వసంత, ఎంపీపీ పున్నం లక్ష్మీ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.